



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


## మళ్లీ తెరుచుకున్న శ్రీశైలం డ్యామ్ గేట్లు

**శ్రీశైలం :సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీశైలం జలాశయం గేట్లు ముచ్చటగా మూడోసారి ఎత్తి నాగార్జునసాగర్‌కు నీటి విడుదలను చేపట్టారు. నదీ పరీవాహక ప్రాంతాల నుంచి 1,06,259 క్యూసెక్కుల వరద శ్రీశైలానికి వచ్చి చేరుతోంది. దీంతో డ్యామ్ నీటిమట్టం 885 అడుగులకు చేరడంతో గురువారం ఉదయం 9:30 గంటలకు డ్యాం ఒక గేటు గేటు ద్వారా నీటి విడుదల చేపట్టి 27 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు.

సంపుటి : 23 | సంచిక : 169 ది. 06-09-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-

# ఏడుపదుల వయసులో ముఖ్యమంత్రి అంకితభావం స్ఫూర్తిదాయకం

■ ఏ.పి.జె.ఏ.సి. అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ■ వరద బాధితులకు ఒక్కరోజు వేతనం ఇచ్చి అండగా నిలిచిన ఏపీజేసి అమరావతి. ■ సుమారు పది లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఒక్క రోజు వేతనం రు. 120 కోట్లు పైగా వరద బాధితుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళం ■ 2022 లో ఉద్యోగులు "ఛలో విజయవాడ" ఉద్యమం చేసినప్పుడు విజయవాడ ప్రజలు ఉద్యోగులకు అండగా నిలిచారు ■ వరద బాధితులకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో చేపడుతున్న సహాయక చర్యలు అభినందనీయం. ■ ఇబ్బందులలో ఉన్నప్పటికీ సహాయక చర్యలలో బాధ్యతతో కష్టించి పనిచేయాలి.

**విజయవాడ,సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు 75 ఏళ్ల వయసులో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పడుతున్న తపన అంకితభావం స్ఫూర్తిదాయకమని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ప్రభుత్వ ఉద్యోగులు నుండి వరద బాధితుల సహాయార్థం ఒక్కరోజు మూల వేతనాన్ని అందజేసేందుకు సముకుత వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి లేఖను అందజేశారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాలలో ఈనెల 1 నుండి అధిక వర్షాలు వల్ల ప్రధానంగా బుడమేరు వాగు పొగినందున వచ్చిన వరద ఉమ్మడి కృష్ణా జిల్లాలో బీభత్సం సృష్టించిన పరిస్థితుల కారణంగా ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ వరద ప్రభావంతో ఈ ప్రాంత ప్రజలు కు ప్రాణ నష్టం తో పాటు, ఆస్తి నష్టం కూడా తీవ్రంగా జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల్లో భాగస్వామ్యులైన ఉద్యోగులుగా, మా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 2022 ఫిబ్రవరిలో చేపట్టిన చలో విజయవాడ ఉద్యమ సందర్భంగా మాకు విజయవాడ ప్రజలు అండగా నిలబడి లక్షలాది బి ఆర్ టి ఎస్ రోడ్డు పైకి తరలి వచ్చిన ఉద్యోగులకు నీళ్ళు, మజ్జిగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మాకు అండగా నిలిచిన క్షణాలు మాకు ఇంకా గుర్తు ఉన్నాయి. అందుకే ఈ పరిస్థితుల్లో వారికి వచ్చిన కష్టాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న సహాయ, పునరావాస కార్యక్రమాల కృషిలో కొంతమేరకైనా ఉద్యోగులుగా ఆర్థిక సహాయం అందించాలని ఉద్దేశంతో ఏపీ జేఏసీ అమరావతి లో భాగస్వామ్యంగా ఉన్న షుమారు 90 డిపార్ట్మెంట్ సంఘాలకు సంబంధించి ఉద్యోగులందరి పక్షాన ఒక్కరోజు వేతనములో బేసిక్ పే వర్షాలు, వరదల లాంటి ప్రకృతి వైపరీత్యాల వలన తీవ్రంగా నష్టం జరిగిన ప్రాంతాలలో సహాయక చర్యల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేసేందుకు జేఏసీ అమరావతి పక్షాన సుముకుత వ్యక్తపరుస్తూ విజయవాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉండి నిరంతరం పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్వయంగా నేడు లేఖ అందజేశామని ఏపీజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, అసోసియేట్ చైర్మన్ టీ.వీ ఫణి పేర్రాజు, కోశాధికారి కనపర్తి సంగీతరావు తో పాటు వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ విపత్తు నిమిత్తం సహాయక చర్యలలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఉద్యోగులు బాధ్యతతో కష్టించి పనిచేయాలని బొప్పరాజు పిలుపునిచ్చారు. అలాగే ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ పారె లక్ష్మి మాట్లాడుతూ నిన్న అంతా రాష్ట్రంలోని అన్ని డిపార్ట్మెంట్ సంఘాల నాయకులతో మరియు 26 జిల్లాల చైర్మన్, ప్రధాన కార్యదర్శులు తో మాట్లాడుకుని అందరి ఏకాభిప్రాయంతో ఏపీ జేఏసీ అమరావతి పక్షాన వన్ డే బేసిక్ పే ప్రకటిస్తున్నామని తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి ని కలిసిన



సంఘాల నాయకులకు సంబంధించి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, కోపరేటివ్ డిపార్ట్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టీవీ ఫణి పేర్రాజు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.వి. నర్సయ్య, ఏపీ పంచాయతీ రాజ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనపర్తి సంగీతరావు, మాజీ అధ్యక్షుడు వి వి. మురళీకృష్ణ నాయుడు, ఏపీ పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు, ఏపీ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. యస్ యస్ యన్ శాస్త్రి , ప్రభుత్వ నాల్గవ తరగతి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యస్. మల్లేశ్వరరావు, ఏపీ గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు, ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం అధ్యక్షురాలు పారే లక్ష్మి , కోశాధికారి గంటా పావని, ఏపీ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీనివాస రావు, ఏపీ పండిట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంకాల కొండయ్య, ఏపీ డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర నాయుడు, ఉపాధ్యక్షులు ఏకా మురళీ, ఏపీ ప్రభుత్వ డాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.జైధీర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ టి.జయప్రకాష్, లేబర్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షుడు బి.కిషోర్ కుమార్, ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోనా ఆంజనేయ కుమార్ (చంటి), గ్రామ వార్డు వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల ఆర్లయ్య, మరియు జి.జ్యోతి, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసూయేషన్ రవి ప్రసాద్, ఏపీ కా%శీ%ట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే.సుమన్ మరియు అనేక డిపార్ట్మెంట్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్‌లా ఏ నగరమూ సిద్ధంగా లేదు- సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ :సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. "కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం"అని అన్నారు.

**హెచ్ఐసీసీలో గ్లోబల్ ఏఐ సదస్సు : రోడ్‌మ్యాప్ ఆవిష్కరించిన సీఎం రేవంత్** నగరంలోని హెచ్ఐసీసీలో గ్లోబల్ ఏఐ సదస్సు ప్రారంభమైంది. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏఐ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టే చర్యలను ఇందులో పేర్కొన్నారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐలో పూర్తిగా పట్టు సాదించబోతున్నామన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా



తీర్చిదిద్దుతామని తెలిపారు.ఏటా అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. డీప్‌ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని చెప్పారు. ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌కు సమీపంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి ఏఐ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని వివరించారు. రాబోయే రెండు రోజులు హెచ్ఐసీసీ వేదికగా ఏఐ పైనా చర్చలు, సెమినార్లు ఉంటాయని శ్రీధర్‌బాబు తెలిపారు.

# సహాయక చర్యలలో అలసత్వం ప్రదర్శించవద్దు

## -అధికారులకు మంత్రి పార్థసారథి హెచ్చరిక

**విజయవాడ, సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ కృష్ణలంకలోని 21,22 వ వార్డుల్లో గురువారం విస్తృతంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ,మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పర్యటించారు.వరద ప్రాంతాల్లోని ప్రజలు పరిశుభ్రతను పాటించాలని, అంటు రోగాలు ప్రభల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బాధితులకు అందుతున్న సహాయం గురించి భాదితులును అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలో ఎంతమాత్రం అలసత్వం వహించవద్దని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు.వరద బాధితులకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని,పునరావాస కేంద్రాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వృద్దులు,గర్భిణీ స్త్రీలకు మూడు పూటల ఆహారం ,అవసరమైన మందులు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. వైద్య శిబిరాల ద్వారా 67 రకాల మందులు ప్రజలకు అందుబాటులో ఉంచామని, ఒక డాక్టర్, 2 సూపర్వైజర్, ఆశ వర్కర్లు సచివాలయం సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. శిబిరంలో అందుతున్న సేవల పట్ల అక్కడ ఉన్న భాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు. 21వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల పట్ల అధికారులకు సూచనలు చేశారు. కృష్ణలంకలోని రామాదేవి నగర్ కట్ట వద్ద వరద భాదితులకు ఆహారం,మంచి నీరు,పాలు పంపిణీ చేశారు.మంత్రి వెంట చింతలపూడి మాజీ శాసన సభ్యులు గంటా మురళి తదితరులు పాల్గొన్నారు.

# బుడమేరు అంటే ఏంటో తెలియని జగన్......

- స్థాయిలో గండ్లు పడ్డాయో జగన్ తెలుసుకోవాలి - కొండపల్లిలో బీడీసీ పూడ్చివేత పనులను మంత్రి నిమ్మలతో కలిసి పరిశీలించిన హోం మంత్రి అనిత



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి):-** వరద బాధితులకు ఏ కష్టం రాకుండా సీఎం చంద్రబాబు దగ్గరుండి చూసుకుంటుంటే ఓర్వలేని మాజీ సీఎం జగన్ విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరు డైవర్షన్ ఛానల్ కు పడిన గండ్లు పూడ్చివేత పనులను గురువారం జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి ఆమె పరిశీలించారు. బీడీసీకి పడిన గండ్లు, పూడ్చివేత పనుల పురోగతిని మంత్రి నిమ్మల హోం మంత్రి అనితకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసలు జగన్ ను గండ్లు పూడ్చివేత పనుల వద్దకు తీసుకువస్తే ఏ స్థాయిలో గండ్లు పడ్డాయో వరద నివారణకు యుద్ధ ప్రాతిపదికన ఎలా పనులు జరుగుతున్నాయో తెలుస్తుందన్నారు. బుడమేరు అంటే ఏంటో తెలియని జగన్ చెప్పేవన్నీ అవాస్తవాలేనన్నారు. బుడమేరుకు మళ్లీ వరద పెరిగిందని విజయవాడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేవిధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బుడమేరుకు గండ్లు పూడ్చితేనే విజయవాడలో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా చేయగలుగుతామని చెప్పారు. విమర్శలు చేసి జగన్ లండన్ ఎగిరిపోదామనుకుంటే కుదరదన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేసే తమకు, కూటమి నాయకులకు చిత్తశుద్ధి ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని తెలిపారు. నాలుగు రోజుల నుంచి రేయింబవళ్లు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పనులు చేయిస్తున్న మంత్రి నిమ్మలకు రాష్ట్ర ప్రజల తరపున హోం మంత్రి అనిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ బుడమేరు గండ్లను పూడ్చడమే కాకుండా విజయవాడను ముంచేస్తున్న వరదను అరికట్టడంతో పాటు వరద నీటిని బయటకు పంపేందుకు చంద్రబాబు ఎప్పటికప్పుడు క్లోజ్ మోనిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ కూడా పర్యటించి యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చాలని ఆదేశించారన్నారు. గండ్లు పూడ్చే విషయంలో చంద్రబాబు, లోకేష్ పూర్తిస్థాయిలో బాధ్యతగా ఉన్నారని తెలిపారు. ఓవైపు భారీ వర్షం కురుస్తున్నా బుడమేరు కట్ట లారీల రాకతో కుంగుతున్నా మొదటి గండిని పూడ్చివేశామన్నారు. రెండో గండి పూడ్చివేత రాత్రిలోపు పూర్తిచేసి మూడో గండిని శుక్రవారం నాటికి పూర్తి చేస్తామన్నారు.

# వరద ప్రాంతాల్లో రేపటి నుంచే నిత్యావసర సరుకులు పంపిణీకి ఏర్పాట్లు

## మంత్రుల బృందం



**విజయవాడ, సెప్టెంబర్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):-**వరద బాధితులకు ఏవిధంగా ప్రభుత్వం సహాయం అందించాలన్న దానిపై ముఖ్యంగా నిత్యావసర సరుకుల పంపిణీపై మంత్రుల బృందం చర్చించింది.రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ,ఆర్ధిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చం నాయుడు,గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లతో కూడిన మంత్రుల బృందం అధికారులతో కలిసి గురువారం విజయవాడ కలెక్టరేట్లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.భాదితులకు సహాయం అందించటంలో రెవిన్యూ, మున్సిపల్,గ్రామ సచివాలయ సిబ్బందిని ఉపయోగించాలని అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది.ఏఏ వార్డులలో ఎంతమంది భాధితులు ఉన్నారో వారి ఇళ్ల వద్దకే సహాయం అందించాలని స్పష్టం చేసింది.ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్,వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు,సియం కార్యదర్శి ప్రద్యుమ్న,ఎన్టీఆర్ జిల్లా కలక్టర్ జి.సృజన, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని,శాసన సభ్యులు బోండా ఉమా మహేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

# లైన్ మెన్ కుటుంబానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శ

## లైన్ మెన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, రూ.32.25 లక్షల ఎక్స్ గ్రేషియో



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):-**ఇటీవల కృష్ణా నది వరదనీటిలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన లైన్మెన్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంది. లైన్ మెన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, రూ.32.25 లక్షల ఎక్స్ గ్రేషియో, అతని పిల్లలకు డిగ్రీ పట్టభద్రులు అయ్యేంత వరకు సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ.25వేలు చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం రాత్రి చెక్కును, ఉత్తర్వులను బాధిత కుటుంబానికి అందజేశారు.విధి నిర్వహణలో ఉన్న లైన్ మెన్ మృతి గురించి, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని, గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తీసుకువెళ్లారు. దీనిపై సత్వరమే స్పందించిన ఆయన బాధిత కుటుంబాన్ని ఆదుకున్నారు.ఇబ్రహీంపట్నంకు చెందిన విద్యుత్ శాఖ లైన్ మెన్ వజ్రాల కోటేశ్వరరావు (40) ఈ నెల 1న కిలేశపురంలో మూలపాడుకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ వద్ద బ్రేక్ డౌన్ మరమ్మతులు చేస్తుండగా కృష్ణానదికి అకస్మాత్తుగా వరద ఉధృతి పెరిగి నీటిలో మునిగి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబం పెద్దదిక్కు కోల్పోయింది. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అక్కల గాంధీ, మాజీమంత్రి దేవినేని ఉమా,స్థానిక ఎన్డీఏ మహాకూటమి నేతలు పాల్గొన్నారు.

# బుడమేరు వాస్తవనయనం.....!



వెలగలేరు వద్ద బుడమేరు పై నిర్మించిన రెగ్యులేటర్ గేట్లు

## 2024 వ సంవత్సరంలో ఎక్కడ వున్నాం.....భవిష్యత్తు లో ఎలా వుంటుంది....?

ఎక్కడో ఖమ్మం-కృష్ణా జిల్లాల సరిహద్దులలో కొండప్రాంతాలలో పుట్టిన బుడమేరు.... ఎ.కొండూరు,మైలవరం,జి.కొండూరు మండలాల గుండా విజయవాడ సింగ్ నగర్ ప్రాంతంలోకి ప్రవహిస్తుంది. బుడమేరుకి రెడ్డిగూడెం నుంచి కోతుల వాగు,జి.కొండూరు మండలం గంగినేని నుంచి పులివాగు, మునగపాడు నుంచి బీమ్ వాగు,చెర్వు మాధవరం నుంచి లోయవాగు, గడ్డమణుగు లోయప్రాంతం నుంచి దొర్లింతలవాగు ఉపవాగులుగా ఉన్నాయి. సరిగ్గా 20 ఏళ్ల తర్వాత విజయవాడ నగరం ముంపుకు గురైంది. వాగులు, వంకలు ఆక్రమణకు గురైతే ప్రకృతి కన్నెర్ర చేస్తుందని మరోసారి రుజువైంది. 20 ఏళ్ల క్రితం చేపట్టిన ఆపరేషన్ కొల్లేరు అర్థాంతరంగా నిలిచిపోవడంతో దానికి మూల్యం నేడు చెల్లించుకుంటున్నారు. 20 ఏళ్లలో విజయవాడ నగరం ఊహించని వేగంగా విస్తరించడం, బుడమేరు ప్రవాహ మార్గా న్ని కబ్జా చేయడమే ప్రస్తుత విజయవాడ నగరానికి పక్కగా ప్రవహించే కృష్ణానది కంటే నగరం మధ్యలో ప్రవహించే బుడమేరు వాగు తో దశాబ్దాల కాలం నుంచి ముప్పు పొంచి ఉంది. 2005 లో చివరి సారి బుడమేరు బెజవాడ ను ఫుట్టిముంచింది. 2005 సెప్టెంబర్ లో వచ్చిన భారీ వర్షాలతో నగరం అతలాకుతలమైంది. బెజవాడ మూడొంతులు ముంపుకు గురైంది. వరదల కారణంగా విజయవాడలో కార్పొరేషన్ ఎన్నికలు సైతం వాయిదా పడ్డాయి. దీనికి ప్రధాన కారణం బుడమేరు ఉగ్రరూపమే. రికార్డు స్థాయిలో ఎగువున ఖమ్మం జిల్లా నుంచి వరద ప్రవాహం పోటెత్తడంతో అదంతా విజయవాడ ను ముంచెత్తింది. ఖమ్మం జిల్లాలో పుట్టే బుడమేరు ఏటా సాధారణ సీజన్‌లో గరిష్టంగా 11వేల క్యూసెక్కుల ప్రవాహంతో ప్రవహిస్తుంది. 2005లో అది 70వేల క్యూసెక్కులకు చేరింది. బుడమేరు ప్రవాహాన్ని నియం త్రించడానికి వెలగలేరు వద్ద రెగ్యులేటర్ ను కూడా 70వ దశకంలో నిర్మించారు. వెలగలేరు మీదుగా ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ రూరల్ మీదు గా నగరంలోకి ఇది ప్రవేశిస్తోంది. బుడమేరు ముంపుకు శాశ్వత పరిష్కారం చూపకపోతే ఎన్టీఆర్ జిల్లాకు ఎప్పటికీ ముంపు పొంచి ఉంటుంది. బుడమేరు ప్రవాహాన్ని కట్టడి చేయాలం టే దానిని మళ్లించడం ఒక్కటే మార్గమ ని భావించారు. పోలవరం ప్రాజెక్టులో భాగంగా గోదావరి జలాలను కుడి ప్రధాన కాల్వ ద్వారా కృష్ణానదిలో కలిపే డిజైన్ అప్పటికే ఖరారైంది. బుడమేరు ప్రవాహానికి దిగువన పోలవరం కుడి కాల్వ కృష్ణానదిలో గుర్తించి అలైన్‌మెంట్ లో మార్పులు చేయాలని అధికారులకు నాటి సీఎం వైఎస్సార్ సూచించారు. విజయవాడ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు బుడమేరు మలుపులు సరిచేసి నీటి ప్రవాహం నేరుగా కొల్లేరుకు చేరేలా చూస్తామని, వరదల్లో నీటి ప్రవాహం వెనక్కి ఎగదన్నకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలవరం కుడి కాల్వ నిర్మాణంలో భాగంగా 2007-08 నాటికి బుడమేరు దిగువ ప్రవాహాన్ని కుడి కాల్వలోకి మళ్లించారు. కొత్తగా మరో కాల్వను తవ్వకుండా విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ నుంచి వచ్చే జలాలను కృష్ణా నదిలో కలిపే కాల్వలోకి మళ్ళించారు. ఇక్కడే సాంకేతికంగా ఓ సమస్య తలెత్తింది. పోలవరం కుడి కాల్వను గరిష్టంగా 37,500 క్యూసెక్కుల ప్రవాహం ఉండేలా డిజైన్ చేశారు. విటిపిఎస్ మీదుగా ప్రవహించే కాల్వల కు అంత సామర్థ్యం లేదు. వాటిని వరద ప్రవాహానికి అనుగుణంగా పెంచాలని ప్రతిపాదనలు ఉన్నా, థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లోపల కాల్వలను విస్తరించే పరిస్థితి లేకపోవడంతో బుడమేరు వరద ప్రవాహానికి అనుగుణంగా కాల్వల సామర్థ్యం పెరగలేదనే వాదన ఉంది. దీని కి తోడు కృష్ణానది ముఖ ద్వారంలో ఉన్న నిర్మాణాలు కూడా వరద ప్రవాహాన్ని నిరోధిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. విటిపిఎస్ నుంచి కృష్ణా నదిలోకి బుడమేరు వరద నీరు చేరాలంటే కృష్ణానదిలో నీటి మట్టం తగిన స్థాయిలోఉండాలి. కృష్ణా నదిలో ఎగువ నుంచి వరద కొనసాగే సమయంలో బుడమేరు నుంచి వచ్చే వరద ప్రవాహం నదిలోకి చేరదు. అదే సమయంలో పోలవరం కుడి ప్రధాన కాల్వ నుంచి నీటి విడుదల కొనసాగితే వరద ప్రవాహం దిగువన విజయవాడ వైపే వెళ్లాల్సి ఉంటుంది.

**20 ఏళ్ల నిర్లక్ష్యానికి మూల్యం....** 20 ఏళ్ల క్రితం వచ్చిన వరదల్లో విజయవాడ నగరంలో న్యూ రాజరాజేశ్వరి పేట, సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. రోజుల తరబడి ప్రజలు వర్షపు నీటిలో చిక్కుకుపోయారు. బుడమేరుకు వెలగలేరు రెగ్యులేటర్ దిగువన మళ్లింపు చేపట్టగానే విజయవాడకు వరద ముంపు తప్పిపోయింది. 2008 నుంచి విజయవాడ రూరల్ మండలంలో వేగంగా నిర్మాణా లు విస్తరించాయి. రాష్ట్ర విభజన తర్వాత ఏకంగా నగరంలో మరో కొత్త ప్రాంతాలు ఏర్పడ్డాయి. విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం పరిధిలో న్యూ రాజరాజేశ్వరిపేట ఎక్స్‌టెన్షన్, నందమూరి నగర్ వంటి ప్రాంతాలు విస్తరించాయి. అంతకు ముందు అదంతా బుడమేరు పరివాహక ప్రాంతమనే సంగతిని పూర్తిగా విస్మరించారు. 2005లో చేపట్టిన బుడమేరు డైవర్షన్ పనులు పూర్తిగా అటకెక్కిన సంగతి కూడా ప్రజా ప్రతినిధులు విస్మరించారు. బుడమేరు ప్రవాహం విజయవాడ నగరంలోకి రాకుండా ఏర్పాటు చేసిన కరకట్టను 2008 నుంచి పూర్తిగా ధ్వంసం చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఈ కరకట్ట ఇప్పుడు ఆనవాళ్లు కూడా లేకుండా పోయింది. సుందరీకరణ పేరుతో నగరానికి రక్షణగా ఏర్పాటు చేసిన వ్యవస్థల్ని రాజకీయ నాయకులు యథేచ్ఛగా ధ్వంసంచేశారు. కాలనీలకు కాలనీలను విస్తరించి నివాస ప్రాంతాలను విస్తరించడంలో 2009 నుంచి విజయవాడలో ఎన్నికైన ఎమ్మెల్యేలు కీలక పాత్ర పోషించారు. బుడమేరు ఉగ్రరూపం దాల్చినపుడు నీటి ప్రవాహానికి అనుగుణంగా పలు చోట్ల మలుపులు ఏర్పడ్డాయి. రెండు, మూడు దశాబ్దాల క్రితం నాలుగైదేళ్ల క్రితం బుడమేరుకు వరదలు వచ్చినా పంట పొలాలు మాత్రమే నీట మునిగేవి. బుడమేరు ప్రవాహంలో ఉన్న మలువు లు నీటి సహజ ప్రవాహ వేగాన్ని తగ్గించి ఊళ్లను ముంచెత్తుతున్నాయని, విజయవాడ, నిడమానూరు ప్రాంతాల్లో ఉన్న "యూ " టర్నింగ్‌లను నవరించాల ని 20 ఏళ్ల క్రితవే ఇరిగేషన్ శాఖ ప్రతిపాదించింది. బుడమేరును ఆక్రమణల నుంచి విడిపించి దాని గరిష్ట సామర్థ్యానికి అనుగుణంగా విస్తరించా లని ప్రతిపాదించారు. విజయవాడ మార్కు రాజకీయం ఆ పనుల్ని అడ్డుకుంది. ఇళ్లను తొలగిస్తే ఊరుకోమని హెచ్చరించడంతో ప్రభుత్వం కూడా వదిలేసింది. ఇదే అదనుగా బుడమేరును యథేచ్ఛగా ఆక్రమించేశారు. ఇక విటిపిఎస్ నుంచి ప్రవహించే వరద ప్రవాహ మార్గంలో ఉన్న నిర్మాణాలు కూడా విజయవాడ ముంపుకు కారణమవుతున్నాయి. వాటిని సరిచేసే సంకల్పం ఏ పార్టీకి లేకపోవడమే ప్రస్తుత పరిస్థితి కారణమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద మంచి నీటి సరస్సుకు నీటిని అందించే నీటి వనరుల్లో బుడమేరు ఒకటి, పశ్చిమగోదావరిలో తమ్మిలేరు, ఎర్రకాల్వలతో పాటు కృష్ణాలో బుడమేరు కొల్లేరుకు ప్రధాన నీటి వనరుగా ఉంటుంది. కొల్లేరులో వరద ప్రవాహాన్ని స్వీకరించకుండా ఆక్రమణల తో నిండిపోవడంతో వరదలు దిగువకు చేరడంలో జాప్యం జరుగుతోంది. ఖమ్మం, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ప్రవహించే వర్షపు నీరంతా బుడమేరు ద్వారా 170 కిలోమీటర్లకు పైగా దూరం ప్రయాణించి కొల్లేరును చేరుతుంది. ఇకనైనా ఈ ప్రభుత్వం ఈ బుడమేరును సరిచేసి అక్రమ ఆక్రమణలు తొలగించి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తే బాగుంటుంద ని ఆశిద్దాం....

**పి.వెంకటరత్నం**
**వార్తా ప్రభ స్టేట్ బ్యూరో, విజయవాడ.**

# బుడమేరు ముంపు ప్రాంతాల ప్రజలకు..కొనసాగుతున్న టిడిపి నేతల సహాయ కార్యక్రమాలు

**ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, స్పీడ్ బోట్ల సహాయంతో.. ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు..**
**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు.. ముంపు బాధితులకు రోజుకు 12వేల ఆహార ప్యాకెట్లను అందిస్తున్న టిడిపి నేతలు**





**గుడివాడ :సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ నియోజకవర్గం, నందివాడ మండలం లోని బుడమేరు పరివాహక ముంపు ప్రాంతాల ప్రజలకు టిడిపి నాయకుల సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు సహాయ కార్యక్రమాల్లో టిడిపి శ్రేణులు, ప్రజా వేదిక సిబ్బంది నిమగ్నమయ్యారు. పశువుల సంరక్షణ, ఇతర కారణాలతో ముంపు గ్రామాల్లోనే ఉన్న ప్రజలకు బోట్ల సహాయంతో టిడిపి నేతలు ఆహారాన్ని అందిస్తున్నారు. వరద ఉధృతి పెరగడంతో నీట మునిగిన మరిన్ని గ్రామాల ప్రజలను ఎస్డీఆర్ఎఫ్ బృందాలు.... స్పీడ్ బోట్ల సహాయంతో టిడిపి నేతలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరద సహాయ కార్యక్రమాలను టిడిపి నాయకులు మండల అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, కామేపల్లి తులసిబాబు, ఎమ్మెల్యే రాము సోదరుడు వెనిగండ్ల రామకృష్ణ (నాని), పెద్ది శ్రీకాంత్ లు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్యే రాము ఆదేశాల మేరకు ముంపు బాధిత ప్రజలకు మధ్యాహ్నం, రాత్రి రెండు పూటల 12వేల ఆహార పొట్లను నిత్యం అందిస్తున్నామని టిడిపి నాయకులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని చూడని విధంగా బుడమేరుకు వరద వచ్చిందని.. కష్ట సమయంలో తమను ఆదుకున్న ఎమ్మెల్యే రాముకు ముంపు బాధిత ప్రజలు ధన్యవాదాలు తెలియచేశారు. వరద సహాయ కార్యక్రమాల్లో గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, ఎస్సై చంటిబాబు, నందివర్ధన్ తాసిల్దార్ మల్లికా, ఆర్ ఐ గణేష్, పలువురు టిడిపి నాయకులు, ప్రజా వేదిక ఉద్యోగులు, పోలీస్ మరియు రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ -17వ వార్డు టీడీపీ నాయకులు రోహిణ్ మరీదు ఆధ్వర్యంలో.. :**

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు గుడివాడ నియోజకవర్గం, నందివాడ మండలం, వెన్ననపూడి గ్రామం లోని లోతట్టు ప్రాంతాలను గుడివాడ -17వ వార్డు టీడీపీ నాయకులు రోహిణ్ మరీదు ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు సందర్శించడం జరిగింది. మండలం లోని అనేక ప్రాంతాలు గురువారం కూడ వరద నీటిలోనే ఉన్నాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల ప్రజలు ఎక్కడికక్కడే ఇరుక్కుపోయారు. ఇతరుల సాయంతో మెరక ప్రాంతాలకు చేరుకోగా, వీలుకాని వారు ఇళ్ళలోనే భయం గుప్పెట్లో గడుపుతున్నారు. ఈ క్రమంలో వరద ముంపులో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న బాధితులకు మరియు స్థానిక ప్రజలకు గుడివాడ, 17వ వార్డుకు చెందిన తెలుగుదేశం నాయకులు రోహిణ్ మరీదు, కరుణా రోహిణ్ మరియు 17వ వార్డు టీడీపీ సభ్యులు తదితరులు ఆహార పొట్లాలను అలాగే మిల్క్‌బాటిల్స్ మరియు వాటర్ వాటిల్ బాటిల్స్‌ను అందజేసారు.

# గురువు ఒక దీపం వలే ఉంటాడు. తన విద్యతో మన జీవితాలను ప్రకాశింపజేస్తాడు..

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..
- గొప్ప మార్గదర్శకులు.. ఉపాధ్యాయులు..
- ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే మూలస్థంభాలు








**గుడివాడ సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా స్థానిక గౌరీశంకరపురం -ఆదిత్య డిగ్రీ కళాశాల నందు ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న 1,2, 3 వ సంవత్సరాల విద్యార్థులకు గ్రూపు డిస్కషన్ పోస్టర ప్రదర్శనలు, సెమినార్ వంటి పోటీలు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువు ఒక దీపం వలె ఉంటాడు, తన విద్యతో మన జీవితాలను ప్రకాశింపజేస్తాడు అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం అధ్యాపకులు మరియు కళాశాల ఏ.ఓ. పి. బాలాజీ, విద్యార్థులు, విద్యార్థినిలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గౌతమ్ (ఇ. మీ.) హై స్కూల్ నందు.. :** గురువారం గౌతమ్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలతో సత్కరించి నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ పి. లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పతనాన్ని కొనియాడారు. విద్యార్థులను గొప్ప దేశపౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర వహించి వారి బంగారు భవిష్యత్తుకి పునాది వేయడంలో కీలక పాత్ర వహిస్తారని, అజ్ఞానాన్ని పోగొట్టి విజ్ఞానాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వారి యొక్క భావాలను తోటి ఉపాధ్యాయులతో వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ఎం. సత్యారామ్, పి. లక్ష్మి ప్రసాద్, కె. జ్యోతి, ఆర్. ప్రశాంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్.సి ఆఫ్ గుడివాడ ప్రగతి వారీ ఆధ్వర్యంలో.. :** టీచర్స్ డే సందర్భముగా ఎల్.సి. ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక గురురాజ హెూమియో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ మొత్తం 4 గురు కు జూనియర్ అసిస్టెంట్ డాక్టర్ మరియు మెడికో విద్యార్థుల సమక్షంలో సన్మానం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము లో అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, సెక్రటరీ అన్నె నవీన్, జాయింట్ సెక్రటరీ అన్నే నీరజ, ఆర్.సి ఉపద్రష్ట రాంబాబు, ఆర్. మురళీధర్, మల్లంపల్లి వెంకట్రావు, కె.వి రమణ, ఎం. వీర శేఖర్, ఉరిటి రామారావు, పామర్తి కేశవ రావు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

**కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన.. :** కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ వేదిక నందు కొనకళ్ళ ట్రస్టు తరపున ముగ్గురు ఉ పాధ్యాయులకి సన్మానం చేసారు. ఈ సన్మానం జరిగినది ఈ కార్యక్రమానికి కాటూరు పంచాయతీ హైస్కూల్ టీచర్ మోక మాధవ్ రావు, అంగుళూరు డేట్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ జి ఆంజనేయులు, బిల్లపాడు రిటైర్ హెడ్ మాస్టర్ దివి ఆంజనేయులు.. ముగ్గురు ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి దుడ్డు చిన్న, నాగరాజు వెంకన్న బాబు, శేగు రామారావు, తీరివీధి సుబ్బారావు, స్వామి రామ్మోహన్ రావు పలువురు పాల్గొన్నారు.

**శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం కార్యాలయంలో.. :** గుడివాడ : గురువారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం కార్యాలయంలో అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు కొల్లాబత్తుల రామకృష్ణ (జీవన్ పబ్లిక్ స్కూల్), తూములూరి నాగమణి ( ఓల్డ్ టౌన్ 2 మున్సిపల్ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం), కేసంశెట్టి అజయ్ కుమార్ (విద్యా వికాస్ కాలేజీ), మోకా మాధవరావు (కాటూరు హై స్కూల్ ) లు కాగా.. ఈ కార్యక్రమంలో నవ భారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, బొగ్గరపు తిరుపతయ్య, సీనియర్ పాత్రికేయులు డి ఆర్ బి ప్రసాద్, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు, బత్తుల ప్రసాద్, అత్తులూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రముఖ కాంట్రాక్టర్ కిలారపు శ్రీనివాసరావు 10 లక్షల విరాళం

**వరద ప్రభావిత ప్రాంతాల్లో పది ట్రైర్ల టిప్పర్ లు 10, మరియు ఐదు ప్రోక్లైన్ల ద్వారా నెలరోజుల పాటు ఉచిత సేవలు**



**పామర్రు,సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల సంభవించిన వరదల్లో సర్వసం కోల్పోయిన బాధితుల సహాయార్థం పామర్రు నియోజకవర్గానికి చెందిన కిలారపు శ్రీనివాసరావు యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10లక్షల రూపాయలు విరాళం చెక్ ను ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వయంగా అందజేశారు. బుడమేరు వరద బాధితుల సహాయార్థం 200 సామర్థ్యం గల 5 ప్రొక్లెయినర్, పది టైర్ల టిప్పర్ 10, వరద ప్రభావిత ప్రాంతంలో నెల రోజుల పాటు ఉచితంగా సేవలందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, దొడ్డక ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా అభినందన జ్ఞాపికలు



**గుడివాడ :సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎల్.వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్, తాడిగడప వారి నేత్రదాన పక్షోత్సవాలు లో భాగంగా.. మంగళవారం సాయంత్రం ఎల్.వి ప్రసాద్ ఆడిటోరియం లో వాసవి క్లబ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ నేత్రదాన ప్రోత్సాహకులు గాదె మోహన్ బాబు, వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ అధ్యక్షులు నీలిశెట్టి శ్రీనివాసరావు లకు సుమారుగా 300 జతలు కార్నియాలు సేకరించినందులకు గాను ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చేతుల మీదుగా అభినందన జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాదే మోహన్ బాబు, నీలి శెట్టి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ నేత్రదానం యొక్క విశిష్టతను సేకరించే విధానాన్ని తెలియజేశారు. తదనంతరం ఎల్.వి ప్రసాద్ హాస్పటల్ హాస్పటల్ డాక్టర్స్ అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్త గణేష్ బాబు అభినందించడం జరిగింది.

# పట్టణ కళాకారుల సంఘం వారీ చే నెలవారీ పెన్షన్లు పంపిణీ..



**గుడివాడ సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నెలవారీ పెన్షన్ లో భాగంగా పేద కళాకారులకు, పట్టణ (కళాకారుల సంఘం గుడివాడ) వారు నిర్వహిస్తున్న, ప్రతినెలా 21 మంది పేద కళాకారులకు ఒక్కొక్కరికి 1000, చొప్పున 21,000 రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. పెన్షన్ మొత్తాన్ని స్పాన్సర్ చేసిన దాతలు.. పట్టణ కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు నెరుసు చింతయ్య, పట్టణ కళాకారుల సంఘం అధ్యక్షులు కొడాలి రాజా, మట్టా రాజా, యార్లగడ్డ సత్యనారాయణ, ఎస్ కోటేశ్వరీ, కె.వి దుర్గారావు, ఎంవిజీ ఆంజనేయులు, చాట్రాయి దారా రాజు, సలాది మల్లికార్జునరావు నాయుడు, పోలుకొండ నాగుల్, మీరా స్వాతి, పి. అనీల్, బాగాది కృష్ణ, కొల్లరెడ్డి నాగిరెడ్డి, పటా ఖాన్, శాయల ప్రతాప్, పెద్ది బోయిన చిన్న వెంకటేశ్వరరావు, గోకరకోండ బలరాం, చలసాని శ్రీ కృష్ణా, కొత్త వెంకటేశ్వరావు, శీరం శ్రీనివాసరావు లు.. వీరందరికీ పట్టణ కళాకారుల సంఘం గుడివాడ వారి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ (క్లారినెట్), సుబ్బారావు (సుబ్బిశెట్టి), కొంగ మేడ విజయ, పి. బాబ్జీ (మేకప్), రాములు (హార్మోనిస్టు) చంద్రం (హార్మోనిస్టు) కోటేశ్వరావు (మేకప్) శివ కుమారి, సత్యనారాయణ (డోలక్), గంధం రాజేశ్వరి, బండి రాణీ, ఎస్.సాయ్ లక్ష్మి, రాఘవులు, గోవింద్ (మేకప్), మందా కుమారి, నరసింహ రావు (డోలక్), డి. పద్మా, ఐ. దేవి, జనార్ధన గౌడ్, రామకృష్ణ (డోలక్), బి. సీతాకుమారీ తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన పంటపోలాలను.. పరిశీలించిన రైతు సంఘం నాయకులు



**గుడివాడ :సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : తుఫాను ప్రభావంతో నీట మునిగిన గుడివాడ బేతవోలు పరిసర ప్రాంతాలలోని పంట పొలాలను రైతు సంఘం నాయకులు గురువారం పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పార్టీలకతీతంగా ప్రజలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, బేతవోలు పరిసర ప్రాంతాలలోని పంట పొలాలు ప్రతి సంవత్సరం ముంపుకు గురవుతున్న స్థానిక నాయకులు పట్టించుకోకపోవడం దారుణమని రైతు సంఘం జిల్లా నాయకులు చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ సి పి రెడ్డి, రైతు సంఘం నాయకులు సొంటి ఉమామహేశ్వరరావు, కొండ, భాష తదితరులు పాల్గొన్నారు.

# గుండాబత్తిన కు గిడుగు పురస్కార ప్రదానం

**గుడివాడ :సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు భాషాభివృద్ధికి నిర్విరామంగా సేవాలందిస్తూ, వివిధ సాహితీ ప్రక్రియల్లో రచనలు కొనసాగిస్తున్న సినీ గేయ రచయిత గుండాబత్తిన పీటర్‌కు గిడుగు పురస్కారం ప్రదానం చేయడం అభినందనీయమని రిటైర్డ్ డైట్ ప్రిన్సిపాల్ ఎమ్.వి.జి ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్జీవో హెూమ్ లో తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో వర్ధమాన రచయిత మరియ పీటర్‌కు గిడుగు స్ఫూర్తి పురస్కారం -2024 ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో సమితి సమన్వయ కర్త డి.ఆర్.బి ప్రసాద్, ఎన్‌జివో గుడివాడ తాలూకా యూనిట్ అధ్యక్షులు షేక్ ఫరీద్ భాషా, ఉపాధ్యాయులు మోకా మాధవరావు, ఆర్‌విఎల్ నరసింహారావు, ముందూరు సాయిలక్ష్మి, వంగా శ్రీనివాస్, నరహరిశెట్టి ప్రసాద్, మొవ్వ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సుధా ప్రవీణ్, సయ్యద్ గఫార్, పి. హరికుమార్, మాటూరి రంగనాథ్, జి. మాల్యాద్రి, ఉరిటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ ఐక్యతతో జీవించాలి: రెవ.డా.ఇమ్మానుయేలు



**కాకినాడ,సెప్టెంబర్ 5: (వార్తాప్రభ ప్రతినిధి ):**దేశ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ... ఐక్యతతో జీవించాలనే సదుద్దేశంతో సర్వకాపరుల సహవాసం ఏర్పాటు చేయడం జరిగిందని దైవజనులు రెవ.డాక్టర్ .బి.ఇమ్మానుయేల్ అన్నారు.కాకినాడ మాధవ నగర్ లో గల ప్రేయర్ హౌస్ (రాణమ్మ చర్చి )లో పాస్టర్ రెవ.పి.షద్రక్ ఆధ్వర్యంలో (ఆల్ పాస్టర్ల ఫెలోషిప్) సర్వ కాపరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రెవ.డాక్టర్ .బి.ఇమ్మానుయేల్ విచ్చేసారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ కలిగిన మన దేశంలోనే ఒక వినూత్నమైన ఐక్యతా భావాన్ని తీసుకుని రావాలనే ఆలోచనతో ఈ సర్వ కాపరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మన దేశ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ మన దేశం క్షేమం కోసం ప్రార్థన చేయడం జరిగిందని అన్నారు.సెక్రటరీ రెవ.పి.షద్రక్ మాట్లాడుతూ ప్రతీ నెల మొదటి బుధవారం సంఘ కాపారుల సదస్సులు జరుగుతాయని,ఈ సమావేశంలో 70మంది సంఘ కాపారులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.సమావేశంలో కఠారి విష్ణు (జాన్ ప్రసాద్) తన జీవితంలో జరిగిన మేలులను వివరించారు.అనంతరం ప్రేమవిందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రెవ.కే.జేమ్స్ వైస్ ప్రెసిడెంట్ రెవ. యేసు బాబు జాయింట్ సెక్రటరీ రెవ.విల్సన్,జాయింట్ ట్రజరర్ రెవ ఎమ్ దావీదు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రెవ. పి వాసు బాబు రెవ. కే శామ్యూల్ రెవ. పి. పౌలు రెవ.పి.చంద్రమౌళి రెవ.ఎం డేవిడ్ పాల్ రెవ.కే.వరప్రసాద్ రెవ. డాక్టర్ బి హెచ్ వి మూర్తి రాజు రెవ. కే నెహెమ్యా రెవ.ఎస్.రాజాజీ సంఘ కాపారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పంతం నానాజీకి కృతజ్ఞతలు తెలిపిన తమ్మవరం రైతులు



**కాకినాడ రూరల్, సెప్టెంబరు 5:(వార్తాప్రభ ప్రతినిధి ):** ఎమ్మెల్యే పంతం నానాజీ సొంత నిధులతో పంట కాలువలో పూడిక తీత పనులను ముందస్తుగా చేపట్టి సాగు భూములు నీట మునగకుండా చర్యలు తీసుకున్నందుకు ఈరోజు తమ్మవరం గ్రామానికి చెందిన రైతులు గుడారి గుంటలోని ఎమ్మెల్యే పంతం నానాజీ స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తమ్మవరం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద సాయం అందరి బాధ్యత గా భావించాలి

**శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్**

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 5: (వార్తా ప్రభ ప్రతినిధి):–** అకాల వర్షం తో పాటు కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలతోపాటు పశువులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. ఓల్డ్ ఐరన్ అసోసియేషన్ గరికపాటి శివ మిత్ర బృందం ఆటోనగర్ వాస్తవ్యులు ఆధ్వర్యంలో ఒక లారీ పశువుల మేత (60 వేలు) ఆయన సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారవేత్తలు స్వచ్ఛంద సంస్థలు వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పాడిపశువులు రైతులకు ప్రధాన ఆదాయ వనరు అని అన్నారు. పశువుల మేతను పంపిణీ చేసిన ఓల్డ్ ఐరన్ అసోసియేషన్ ప్రతినిధులను, శివ మిత్ర బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ నూతల పార్టీ బాల కోటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ అక్కడ రామ్మోహన్రావు (గాంధీ), వి. కళ్యాణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి

**నందవరం సెప్టెంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి ):**కులం పేరుతో దూషించిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని బీఎస్పీ నాయకులు ఏసీ దేవధానం,మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం నర్సప్ప, డిమాండ్ చేశారు. అనంతరం నందవరం మండలం పూల చింత గ్రామంలో గ్రామ స్థానిక ఎంపియుపి పాఠశాల ముందు ధర్నా నిర్వహించి ఉపాధ్యాయులు నరేష్, పవన్ కుమారులను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేస్తూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ కు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులే కులాల పేరుతో విద్యార్థులను దూషించడం సమంజసం కాదని కోడిగుడ్లు ఉడకబెట్టకుండా విద్యార్థులకు అందించడం అంటరానితనాన్ని ప్రోత్సహించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి ఉపాధ్యాయ వృత్తి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు బుజ్జిబాబు, పోతప్ప, విద్యార్థి సంఘాల నాయకులు రాజేష్, ఉదయ్, కుమార్, సురేష్, శేఖర్ ,బి వీరేష్, విజయేంద్ర, రఘు మహేంద్ర గ్రామ ప్రజలు విద్యార్థుల, దండ్రులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా దాత చింతా వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయం: డాక్టర్ దుట్టా



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్5: (వార్తాప్రభ ప్రతినిధి ):** తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొని అందరికీ ఆదర్శప్రాయుడు గా నిలిచిన అజాత శత్రువు చింతా వేంకటేశ్వరరావు అభినందనీ యుడని ప్రముఖ డాక్టర్ దూట్టా రామచంద్ర రావు అన్నారు. కృష్ణా టాకీస్ అధినేత, పారిశ్రామిక వేత్త చింతా వేంకటేశ్వరరావు సంతాప సభ బుధవారం కాకాని కళ్యాణ మంటపం లో నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న డాక్టర్ దుట్టా మాట్లాడుతూ చింతా వేంకటేశ్వరరావు బాపులపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ కు నిర్మాణ దాతగా ముందుకువచ్చి తనవంతు విరాళం అందించి శ్రీకారం చుట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఈ ప్రాంతంలో ఆయన చేసిన సేవలు అనిర్వచనీయ అన్నారు. విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ చింతా వేంకటేశ్వరరావు ఈ ప్రాంతంలో తనవంతు సేవలందించి ప్రత్యేకతను కలిగి ఆయన జీవితానికి సార్థకత చేకూర్చారన్నారు.ఈ సభకు మాజీ జెడ్ పి టి సి సుంకర సుభాష్ చంద్రబోస్ అధ్యక్షత వహించారు. ఈ సభలో గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ముసునూరి రత్నబోసు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, ఎం పి పి యరగొర్ల నగేష్ , జెడ్ పి టి సి సభ్యులు కొమరవల్లి గంగాభవాని, మాజీ జెడ్ పి టి సి వేగిరెడ్డి పాపారావు, రిటైర్డ్ ఉద్యోగులు సంగం నాయకులు వేగిరెడ్డి సూర్యనారాయణ, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వేగిరెడ్డి బాలాజీ, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్, తిప్పనగుంట సొసైటీ మాజీ అధ్యక్షుడు మూల్పూరి ప్రభుకాంత్, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట నాగేశ్వరరావు , డి ఇ, ఆత్మూరి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ముందుగా కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేసి చింతా వేంకటేశ్వరరావు చిత్ర పటానికి నివాళులర్పించారు.

## వరదబాదితులకు సాయం ఏది?



**రెడ్డిగూడెం సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెడ్డిగూడెం మండల పరిధిలోని వరద బాధితులకు సహాయం చేసే దానిలో అధికారులు స్పందించిన దాఖలాలు లేవని బాధితులు వాపోతున్నారు. శనివారం నాడు వచ్చిన భారీ వరదలకు దెబ్బతిన్న గృహాలను పరిశీలించడం గానీ, తక్షణ సాయం చేయడం గానీ అధికారులు చేయలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు తప్ప క్షేత్రస్థాయిలో ముంపు ప్రాంతాలను గుర్తించి తక్షణ సాయం కూడా చేయలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మరమ్మత్తులు కూడా లేవా..?**

నివాస ప్రాంతాల్లో, పాఠశాలలు, డ్రైనేజీ లో నిల్వ ఉన్న నీటిని తొలగించే పనులు కూడా ప్రారంభం కాలేదు. మండల కేంద్రాన్ని కలుపుతూ ఉన్న రహదారులకు పడిన గండ్లను గుర్తించి మరమ్మత్తులు చేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. వరదలు వచ్చి ఐదురోజులు కావస్తున్నప్పటికీ అధికారులు స్పందించిన దాఖలాలు లేవని, ఐదురోజుల కావస్తున్నా పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మత్తులు చేసుకున్న తర్వాత అధికారులు ఎవరికి సాయం చేస్తారని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

**తహసీల్దార్ వివరణ**

వరదబాదితులకు సాయం చేయడంలో నిర్లక్ష్యం వహించలేదని, అన్ని గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందితో సర్వే చేస్తున్నామని తహసీల్దార్ సుశీలదేవి తెలిపారు. రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించిన తర్వాత వచ్చిన దానిని బట్టి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## పునరావస బాధితులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**జనసేన నాయకులు మరే గంగయ్య, కోట రాంబాబు, కాగిత రామారావు కొండవీటి సునీత ఆర్థిక సహాయంతో దుప్పట్ల పంపిణీ**

**కోడూరు, సెప్టెంబర్ 5: (వార్తాప్రభ ప్రతినిధి ):** కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉంటున్న 35 కుటుంబాల వారికి కోడూరు మండల జనసేన పార్టీ నేతల ఆర్థిక సహాయంతో దుప్పట్లను పంపిణీ చేశారు.మండల పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత ఆర్థిక సహాయంతో దుప్పట్లను వరద బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా జనసేన నేతలు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. బాధిత కుటుంబాలకు బిస్కెట్లు అందజేసిన చిట్టిప్రోలు ఉత్తేజ్.పునరావాస కేంద్రంలో ఉంటున్న బాధితులకు లింగారెడ్డి పాలెం జనసేన పార్టీ యువ నాయకుడు చిట్టిప్రోలు ఉత్తేజ్ ఆర్థిక సహాయంతో బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్ఓ దాసరి బాబురావు, యానాది మహానాడు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, జనసేన నేతలు కడవకొల్లు మల్లి , కొల్లి వెంకటేశ్వరరావు, జరుగు లక్ష్మణ, పూతబోయన లక్ష్మణరావు పూషడపు భానుమూర్తి, అడుసుమిల్లి రాము, సిద్ధినేని భారతారావు, వడ్డీ సీతారామయ్య, గోన వేణుగోపాలరావు, బండే నాంచారయ్య, గుడివాక జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి: ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 5: (వార్తాప్రభ ప్రతినిధి ):** స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్, రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ వారు ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులు పంపిణి కార్యక్రమం లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు పాల్గొని సీనియర్ సిటిజన్ వారికీ తన చేతులమీదుగా వస్తువులను పంపిణి చేసారు. అదేవిధంగా చరబండ రాజు కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ స్కూల్ భవనం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయమని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, రామచంద్రయ్య పాల్గున్నారు.

## వరద బాధితులకు అండగా వైసీపీ






**విజయవాడ, సెప్టెంబర్ 5:(వార్తాప్రభ ప్రతినిధి ):**వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోంది. బాధితులకు లక్ష పాల ప్యాకెట్లు, 2 లక్షల వాటర్ బాటిళ్లను పంపిణీ చేస్తోంది. ఇందులో భాగంగా అజిత్ సింగ్ నగర్ లో బుధవారం వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, 33 వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి సహా వైసీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి పాలప్యాకెట్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.

## విజయవాడ వరద బాధితుల సహాయార్థం అమలాపురంలో విరాళాలు సేకరిస్తున్న కొల్లు గౌతం



**అమలాపురం సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణ ప్రధాన కేంద్రమైన గడియార స్తంభం సెంటర్ వద్ద కొల్లు గౌతం అనే యువకుడు తన బృందంతో మానవసేవే మాధవసేవ అనే నినాదంతో దాతలు ఇచ్చిన విరాళాలు సేకరించి విజయవాడ వరద బాధితులకు తన వంతు సహాయాన్ని అందించాలని విశేషమైన కృషి చేస్తున్నాడు. ఇప్పటికే దాతలు ద్వారా సేకరించిన లక్ష రూపాయలు విరాళాలు సేకరించానాని మీడియాకి తెలిపాడు.అది చూసి స్థానికులు వారి వారికి తోచిన విధంగా వస్తు రూపంగా తీసుకువచ్చి విరాళాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ విజయవాడ వరదల ప్రభావం నా మనసును కలిచి వేసిందని సమాజసేవ రూపంగా అమలాపురం తరఫునుంచి తన వంతు మరియు దాతల సహాయార్థం సేకరించిన వస్తువులు విజయవాడ వెళ్లి పేద ప్రజలకు అందిస్తామని ఆయన అన్నారు. గౌతమ్ చేస్తున్న సేవా కార్యక్రమం చూసి పలువురు అభివృద్ధిస్తున్నారు.

## వీరవల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న చెరువులు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 5:(వార్తాప్రభ ప్రతినిధి ):** కురిసిన భారీవర్షాలకు వరద ఉధృతికి పెరిగి కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో చెరువులు పొంగిపొర్లుతు న్నాయి. చెరువుకి గండిపడకుండా పంచాయతీ సిబ్బంది ఇసుక, మట్టి కట్టలతో అడ్డుకట్ట వేయించారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా చేరుకోవడంతో చెరువులు పూర్తిగా నిండిపోయాయి. మాజీ సర్పంచ్ పిల్లా రామరావు, ఉపసర్పంచ్ అజయ్ , గ్రామ టీడీపీ అధ్యక్షుడు లంక సురేంద్ర మోహన్ బేనర్జి, గ్రామ అభివృద్ధి కమీటి అధ్యక్షుడు గుండపనేని ఉమావరప్రసాద్ , మాజీ సర్పంచ్ నందమూరి కృష్ణప్రసాద్, లింగంనేని శ్రీనివాసరావు, మండాది , రవీంద్ర , కోడేబోయిన బాబీ, పంచాయతీ ఈవో శామ్యలరావు, వీఆర్వో శేఖర్, సెక్రటరి సత్యనారాయణ ప్రసాద్ పలువురు పాల్గొన్నారు. ఏ సమయంలోనైనా గండిపడే అవకాశం ఉంది ఈ నేపథ్యంలో రాజీవ్ గాంధీ పార్కు చుట్టు పక్కల ఇళ్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్, ఉపసర్పంచ్ గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేస్తున్నారు. సహాయక చర్యలు కోసం గ్రామ పంచాయతీ, రెవిన్యూ కార్యాలయం సంప్రదించాలని కోరారు..

# ఎడిటోరియల్

## దేనికి సంకేతం?

ఆర్థిక వ్యవస్థ పనితీరుకు కొలమానంగా భావించే స్థూల దేశీయ ఉత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్టు–జిడిపి) గణాంకాల్లో వృద్ధి తగ్గుదల నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024–25 తొలి త్రైమాసికానికి సంబంధించిన గణాంకాలను నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) కొద్ది రోజుల క్రితం విడుదల చేసింది. దీని ప్రకారం ఏప్రిల్–జూన్ మధ్య కాలంలో 6.7 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. గడిచిన పదిహేను నెలల కాలంలో ఇంత తక్కువ స్థాయిలో జిడిపి వృద్ధి నమోదు కావడం ఇదే మొదటిసారి. గత ఏడాది ఇదే కాలంలో 8.2 శాతంగా జిడిపి వృద్ధి ఉంది. రిజర్వు బ్యాంకు అంచనాల కన్నా కూడా ఈ ఏడాది సాధించిన వృద్ధి చాలా తక్కువ. గత సంవత్సరం ఏడాది పొడవునా సగటున 8 శాతం జిడిపి వృద్ధి నమోదు కావడంతో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 7.2 శాతం జిడిపి వృద్ధిని తొలుత ఆర్‌బిఐ అంచనా వేసింది. ఆ తరువాత దానిని సవరించి 7.1 శాతం వృద్ధి ఖాయమని పేర్కొంది. దానికి భిన్నంగా వాస్తవ గణాంకాల్లో గణనీయమైన తగ్గుదల నమోదు కావడంతో భిన్న వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. మరోవైపు స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్–జివిఎ) గణాంకాలు కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తగ్గు ముఖం పట్టాయి. జివిఎ 8.3 శాతం నుండి 6.8 శాతానికి తగ్గినట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు, ఆయన వందిమాగాధులు ప్రతిరోజు ఘనంగా చెప్పుకుంటున్న సమయంలోనే వృద్ధి లెక్కల్లో వేగవంతమైన తిరోగమనం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ పతనానికి గల కారణాలను గుర్తించి సరిదిద్దడానికి బదులుగా మోడీ ప్రభుత్వం సాకులు వెతుకుతోంది. ఎన్ఎస్ఓ గణాంకాలు వెల్లడించిన తరువాత స్పందించిన ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పతనానికి కారణంగా చూపడం విడ్డూరం. ఎన్నికల కోడ్ కారణంగా వివిధ పథకాలపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే వ్యయం గణనీయంగా తగ్గడమే దీనికి ప్రధాన కారణమని ఆయన అన్నారు. వ్యవసాయ రంగంలో నెలకొన్న పరిస్థితులు మరో కారణమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ కూడా ప్రభుత్వ ఖర్చు తగ్గుముఖం పట్టడం వృద్ధి పతనానికి కారణమని అన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థ పురోగతికి ప్రభుత్వ వ్యయం పెరుగుదల కారణమని అంగీకరించినట్టే. కానీ దీనిని అవకాశంగా తీసుకుని ప్రైవేటు భాగస్వామ్యాన్ని మరింతగా పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల మానిటైజేషన్‌ను మరింత వేగంగా పూర్తి చేయాలన్న సూచనలు 'కార్పొరేట్' మేధావుల నుండి వస్తున్నాయి.అయితే, వాస్తవం దానికి భిన్నం. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలే ఈ పరిస్థితికి కారణం. ఆ విధానాల కారణంగానే దేశంలో ప్రజల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. దేశంలో పెరుగుతున్న పేదరికాన్ని, ఆకలి కేకలను ఐక్యరాజ్యసమితి నుండి అనేక అంతర్జాతీయ నివేదికలు ఎత్తి చూపాయి. నిరుద్యోగం, ఉపాధి రహిత పరిస్థితులు పెరుగుతున్న తీరును అనేక నివేదికలు వివరించాయి. పెరుగుతున్న నిత్యావసర ధరలు చుక్కలను చూడటం ప్రజానీకానికి రోజూ అనుభవంలో ఉన్నదే! దీనిని నివారించడానికి ప్రభుత్వ ఖర్చును, ముఖ్యంగా పేదల కోసం చేసే ఖర్చును భారీగా పెంచాలని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎందరో నిపుణులు, ఆర్థికవేత్తలు సూచించినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధుల దిగ్గోతే దీనికి నిదర్శనం! వ్యవసాయ రంగంపైన ఇటువంటి నిర్లక్ష్యాన్నే మోడీ ప్రభుత్వం చూపించింది. కనీస మద్దతు ధర చట్టం కోసం ఏళ్ల తరబడి రైతాంగం చేస్తున్న ఆందోళనలను పట్టించుకోకపోగా, యూరియాతో పాటు ఇతర ఎరువులకు ఇస్తున్న సబ్సిడీ మొత్తంలో కోత పెడుతోంది. అదే సమయంలో వ్యవసాయాన్ని కూడా కార్పొరేటీకరించేందుకు పథకాలు రూపొందిస్తోంది. దేశ వ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాల్లో పెరుగుతున్న అంతరాలే మోడీ ప్రభుత్వ విధానాల వైఫల్యానికి నిదర్శనం. గణాంకాల్లో మాయాజాలం చేసి బూటకపు వృద్ధిని చూపించినా ఎక్కువ రోజులు ఆ టక్కుటమార విద్యలు వాస్తవాలు వెల్లడికాకుండా ఆదుకోలేవు.

# అధైర్యపడొద్దు.. అన్ని విధాలా ఆదుకుంటాం

**పూర్తిస్థాయిలో నష్టాన్ని మదించి.. ప్రభుత్వ సహాయానికి చర్యలు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో అహర్నిశలు శ్రమిస్తున్నాం**

**24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ**

**అన్ని బృందాలనూ సమన్వయపరుచుకుంటూ పనిచేస్తున్నాం**

**ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సహాయక చర్యలు చేపడుతున్నాము**

**పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చే పనుల్లో నిమగ్నమైన అధికార యంత్రాంగం.**

**10 వేల మంది సిబ్బందితో శరవేగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**



**విజయవాడ, సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఊహించని విధంగా విజయవాడ, పరిసర ప్రాంతాల్లోకి ముంచెత్తిన వరద నీరుతో ఇబ్బందులుపడిన ప్రజలు అధైర్యపడొద్దని.. వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కలెక్టర్ సృజన గురువారం కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. 24 గంటల వ్యవధిలో 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని.. సీపీవో రికార్డులను పరిశీలించడం జరిగిందని.. గత 200 ఏళ్లలో ఎప్పుడూ విజయవాడ, కృష్ణా జిల్లా ప్రాంతంలో ఈస్థాయి వర్షపాతం నమోదుకాలేదన్నారు. ఈ వర్షాల నుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే బుడమేరుకు సంబంధించి గండి కారణంగా 40 వేల క్యూసెక్కుల నీరు అకస్మాత్తుగా నగరంపైకి వచ్చిందన్నారు. అదేవిధంగా ప్రకాశం బ్యారేజీకి రికార్డు స్థాయిలో 11 లక్షల 43 వేలకు పైగా క్యూసెక్కుల మీరు వచ్చి చేరిందని తెలిపారు. మూడు రకాల ఉపద్రవాలు ఒకేరోజున విజయవాడపై పడ్డం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. 64 కార్పొరేషన్ వార్డుల్లో 32 వార్డులు జలమయమయ్యాయని.. అర్బన్ ప్రాంతాలతో పాటు ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాల్లోని కొన్ని ప్రాంతాలపై కూడా వరద ప్రభావం పడిందని తెలిపారు.

**24 గంటలూ కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షణ**

ఊహించని విధంగా విపత్తు సంభవించిన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు పూర్తిస్థాయిలో సహాయసహకారాలు అందించేందుకు గౌరవ ముఖ్యమంత్రి పర్యవేక్షణలో మొత్తం అధికార యంత్రాంగం పనిచేస్తోందని, సహాయక చర్యల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక ప్రత్యేక వ్యవస్థని ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారుల భాగస్వామ్యంతో బాధితుల అవసరాలను గుర్తించి, సేవలందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రత్యేక అధికారులు వచ్చారన్నారు. ఈ ప్రత్యేక అధికారులకు ఈ ప్రాంతం కొత్త కాబట్టి వారికి సరైన అవగాహన కల్పించడం, వనరులను అందుబాటులో ఉంచడం ఆహారం, రవాణా, డ్రోన్లు, రెస్క్యూ టీమ్స్, పారిశుద్ధ్యం, టెక్నికల్ టీమ్స్.. ఇలా అన్ని బృందాలను సమన్వయపరుచుకోవడం వంటి పనులను ముఖ్యమంత్రి అప్పగించిన బాధ్యతల ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండాలి కాబట్టి.. కంట్రోల్ రూమ్ కేంద్రంగా రాత్రీ పగలూ అనే తేడాలేకుండా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఆహారానికి ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేదు**

ప్రజలకు నిత్యం ఆహారం, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు వంటి వాటిని అందిస్తున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు. తిరుపతి, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి కూడా అవసరం మేరకు వనరులను సమీకరించుకొని సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మొదటి రెండు రోజులు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని.. బోట్లలో కూడా వెళ్లేందుకు కష్టమైందన్నారు. గత ఆదివారం నాటికి మూడునాలుగు బోట్లు ఉండేవని.. ఈ రోజు 29 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, 300 వరకు బోట్లు వరకు సహాయక చర్యల్లో భాగస్వామ్యమయ్యాయన్నారు.

ఒకదశలో హెలికాప్టర్ల ద్వారా ఆహారం, మంచినీళ్లు, మందులు వంటివి అందించడం జరిగిందని.. డ్రోన్లు కూడా సహాయక చర్యల్లో కీలకపాత్ర పోషించాయన్నారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి కుదుటుపడుతోందని.. పైన క్యాచ్‌మెంట్ ఏరియాలో ఎలాంటి వర్షం కురియకుంటే, ఈరోజురాత్రికి సాధారణ స్థితికి వస్తుందని వివరించారు. ప్రకాశం బ్యారేజీకి కూడా వరద ఒకప్పుడు 11 లక్షలకుపైగా ఉంటే ఇప్పుడు 1,43,000కు తగ్గిందన్నారు. బుడమేరుకు పడిన మూడు గండ్లలో బుధవారం రాత్రికి రెండు గండ్లు పూడ్చడం జరిగిందని.. మిగిలిన గండిని కూడా పూడ్చే పని జరుగుతోందని.. అదిపూర్తయితే పరిస్థితి పూర్తిగా అదుపులోకి వస్తుందన్నారు. ప్రస్తుతం ఆహారానికి ఎక్కడా ఇబ్బంది లేదుకానీ బ్రెడ్స్ వంటివి, మెడికల్ కిట్లు వంటివి అడగడం జరుగుతోందని.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈరోజు ఉదయం నాటికి 26 వార్డుల్లో నీరు దాదాపు బయటకు వెళ్లిందని.. జక్కంపూడి, అంబాపురం, సింగ్‌నగర్‌లోని నందమూరి కాలనీ, వాంబే కాలనీ, కండ్రిగ తదితర ప్రాంతాల్లో ఇంకా నీరు ఉందని.. నీరు తగ్గిన చోట పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతోందన్నారు. దాదాపు 10 వేలమంది శానిటేషన్ వర్కర్లు ఇందుకు పనిచేస్తున్నారన్నారు. మంచినీరు, కరెంట్ సరఫరాను చాలావరకు పునరుద్ధరించామని.. పూర్తిస్థాయిలో పునరుద్ధరణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

**నష్టాన్ని పూర్తిస్థాయిలో మదించి, సహకారం అందిస్తాం**

సహాయక చర్యలు అనంతరం శుక్రవారం నుంచి నష్టాన్ని అంచనా వేసే పని మొదలుపెట్టి.. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు ఇలా ప్రతి అంశానికి సంబంధించి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు ప్రభుత్వం సహకారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం పరిహారం మొత్తాన్ని కూడా అందించడం జరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నష్టం జరిగినందున పంట, ఇతర నష్టాలను అంచనా వేసి ప్రభుత్వం ద్వారా పరిహారం అందజేయడం జరుగుతుందని కలెక్టర్ సృజన వెల్లడించారు.

## కొల్లేరుకు పొంచి ఉన్న బుడమేరు ముంపు గండం..



**అమరావతి: సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బుడమేరు కాలువకు గండ్లు పడడంతో.. విజయవాడలోని కొన్ని ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి.. అయితే, ఇప్పుడు కొల్లేరు చేపల చెరువులకు బుడమేరు ముంపు గండం పొంచి ఉంది.. బుడమేరుకు వరద పెరగటంతో వేల ఎకరాల్లో ఉన్న చెరువులకు ముంపు వాటిల్లే అవకాశం ఉంది అంటున్నారు. గురువారం సాయంత్రానికి బుడమేరు వరద మరింత పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.. మరో రెండు అడుగులు వరద పెరిగితే 10 వేల ఎకరాల్లో చెరువులు నీట మునుగుతాయనే భయంతో వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది.. ఇప్పటికే పెనుమాక లంక, నందిగామ లంక, ఇండ్లు పాడు లంక, మనుగులూరు లంకకి రవాణా సంబంధాలు తెగిపోయాయి.. వరద ముంపు భయంతో చెరువుల చుట్టూ వలలు కట్టేందుకు నిర్వాహకులు సిద్ధం అవుతున్నారు.. కొల్లేరులో నీటి మట్టం పెరుగుతోంది. కొల్లేరు సరస్సు అంతర్భాగంలో మూడు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉండగా.. తమ్మిలేరు, రామిలేరు, బుడమేరు వాగులతోపాటు కఅష్ణ కాలువల్లో భారీ వరద కొల్లేరుకు చేరుతోంది. ఈ నీరంతా నేరుగా ఉప్పుటేరులో కలుస్తుంది. భారీ వరదలతో లంక గ్రామాల చుట్టూ ఇప్పటికే పూర్తిగా నీరు చేరింది. కొన్ని లంకలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరికొన్నింటికి ప్రమాదం పొంచి ఉంది. పూర్తిగా ఆక్వా రైతులు నష్టపోయారని రైతులు ఆందోళన చెందుతున్నారు.. బుడమేరు, రామిలేరు ఉధఅతి తో ఎగువ ప్రాంతాల నుంచి కొల్లేరుకు భారీగా వరద నీరు చేరుతోంది. కొల్లేరు సరస్సులోకి బుడమేరు, తమ్మిలేరు, రామిలేరు చంద్రయ్య కాలువ, పెదపాడు, వట్లూరు, మొండికోడు, పందికోడు, సోర్లాజ్, కైకలూరు స్వాంపు, మాదేపల్లి, రాళ్ళకోడు, దోసపాడు, మోటూరు, పోతునూరు వంటి చానల్స్ నుంచి నీరు చేరుతోంది.మండవల్లి మండలం, పెద్ద యడ్లగాడి –పెనుమాకలంక ఏలూరు రూరల్ మండలం, గుడివాక లంక, ప్రతి కోళ్ల లంక , గ్రామాలకు వెళ్లే రోడ్డులో బుడమేరు నీరు అధికంగా రావడంతో నీట మునిగింది. ఇప్పటికే 3 మీటర్లకు నీటి మట్టం పెరిగింది. మరో అర మీటరు పెరిగితే కొల్లేరు అసాంతం మునిగిపోతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. మూడు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. కైకలూరు –ఏలూరు రహదారిలో రోడ్లపైకి వరద నీరు చేరుతోంది. రానున్న రెండు రోజుల్లో కొల్లేరు పరీవాహక ప్రాంతాలకు భారీ ముంపు పొంచి ఉందని కొల్లేరు ప్రజలు ఆందోళన చెందుతున్నారు..

## ఉపాధ్యాయునులకు ఆటలు పోటీలు, సత్కార మహోత్సవం

**మయూరి శ్యామ్ నేతృత్వంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవము**



**గూడూరు,సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి జిల్లా ,గూడూరు లో గురువారం రెండవ పట్టణం లోని ఎపిటీడబ్ల్యూఆర్ మినీ గురుకులం నందు ఉపాధ్యాయులు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకృష్ణ సేవ సమితి అధ్యక్షులు రొటేరియన్ డాక్టర్ బండి శ్యామ్ సుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపన ఒక్క ఉపాధ్యాయ వృత్తి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, ఎందుకంటే విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నతమైన స్థానంలో నిలబెట్టడం ద్వారా దేశాభివృద్ధికి నాంది పలుకుంతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం ప్రిన్సిపాల్ మేరీ ప్రియత, ఉపాధ్యాయునులు, విద్యార్థునులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యా బాల మందిర్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అమలాపురం సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ అను రాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ రాధాకృష్ణ తమిళనాడు రాష్ట్రంలో తిరుత్తణిలో 1888 సెప్టెంబర్ 5వ తేదీన జన్మించారు. మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో చదివారు.ఈయన 1952లో భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా 1962లో రాష్ట్రపతిగా పదవులు నిర్వహించారు. విద్యార్థుల్లో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించేవాడు ఉత్తమ ఉపాధ్యాయుడు అని అన్నారు మనం అజ్ఞానాన్ని తెలుసుకోవడమే విజ్ఞానం అని అన్నారు.ఈయనకు భారతరత్న టెంపుల్ టౌన్ అవార్డు ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డు ఇచ్చారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థిగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం,బాబ్జీ, శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులు దిక్సూచి వంటి వారు : జిల్లా కలెక్టర్

**కృష్ణా :సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో, ఉత్తమ సమాజ నిర్మాణంలో, తద్వారా సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులు దిక్సూచి వంటి వారని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.కీ.శే.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జిల్లాస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతిలో బోధించే పాఠాలతో పాటు విద్యార్థులలో భౌతిక వ్యక్తిత్వం,మేధో వ్యక్తిత్వం, నైతిక వ్యక్తిత్వం , ఆధ్యాత్మిక వ్యక్తిత్వం పెంపొందించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. కేవలం మార్కుల కోసం బోధించడమే సరిపోదన్నారు. మార్కులకోసం వెంటపడితే చాలదు, ప్రతి ఒక్కరు బాధ్యత గల పౌరులుగా ఎదగగలిగితే సమాజంలో మార్పు వస్తుందని వివరించారు. ప్రతిరోజు విద్యార్థులకు స్ఫూర్తివంతమైన వ్యక్తుల కథనాల గురించి బోధించి స్ఫూర్తిదాయకంగా, మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం ఉపాధ్యాయులకు ఎంతో విశిష్టమైనదని అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దే గౌరవప్రదమైన వఅత్తి ఉపాధ్యాయ వఅత్తి అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు కలుగుతుందన్నారు. పేదవారికి కూడా ఉన్నత విద్య ప్రభుత్వాలు అందుబాటులోకి తెచ్చాయని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులను సొంత బిడ్డల వలె భావించి మనసుపెట్టి పాఠాలు బోధించాలని, వారికి స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. డీఈవో తాహెరా సుల్తానా మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 45 మంది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికయ్యారని, వీరిలో నలుగురు ప్రధానోపాధ్యాయులు, 20 మంది స్కూల్ అసిస్టెంట్లు, 21 మంది ఎస్జీటీలు ఉన్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ, అధికారులతో కలిసి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రధానం చేశారు.

# ఇరువురిని కాపాడి తాను కొట్టుకుపోయిన చంద్రశేఖర్ కుటుంబానికి మంత్రి సారధి పరామర్శ

## కన్నీరు మున్నీరు అయినా చంద్రశేఖర్ తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ





విజయవాడ,సెప్టెంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి) : విజయవాడ నగర పాలక సంస్థ పరిధి లోని కృష్ణలంక ప్రాంతంలోని బ్రాహ్మారాంబాపురం కు చెందిన పి.చంద్రశేఖర్ బుడమేరు వాగులో కొట్టుకు పోయి మరణించారు. దివంగత పి.చంద్రశేఖర్ కుటుంబాన్ని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంభంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి గురువారం పరామర్శించారు.ఏం.బి. ఏ .చదువుకున్న చంద్రశేఖర్ తన డైరీ ఫారం లో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను వరదల నుంచి కాపాడి ప్రమాదవాసాత్తు తను వాగులో కొట్టుకు పోయి మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి పార్ధసారధి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యముగా ఉండాలని ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం అందుతుందని, భాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ డైరీ ఫారం లోని 40 ఆవులు గేదెలు ఈ వరదలో కొట్టుకు పోయాయి. కృష్ణ లంకలోని రామాదేవి నగర్ కట్ట వద్ద వరద భాదితులకు ఆహారం,మంచి నీరు,పాలు పంపిణీ చేసారు. మంత్రి వెంట చింతలపూడి మాజీ శాసన సభ్యులు గంటా.మురళి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ముమ్మరంగా సహాయక చర్యలు

### నిరంతరం చురుగ్గా పాల్గొంటున్న సుజనా ఫౌండేషన్ సిబ్బంది



**విజయవాడ పశ్చిమ సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో వరద సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే సుజనా చౌదరి మొదటి రోజు నుంచి అప్రమత్తంగా వ్యవహరిస్తూ వరద సహాయ కార్యక్రమాలను స్వయంగా సమీక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ బాధితులకు శరవేగంగా సాయం అందించే ప్రయత్నం చేస్తున్నారు. క్విక్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుచేసి సోషల్





మీడియా ద్వారా , బాధితులనుంచి వినతులను స్వీకరిస్తూ ముంపు ప్రాంతాల్లో వేగంగా సాయం అందిస్తున్నారు. సుజనా ఫౌండేషన్ సభ్యులు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది కూటమి నాయకులు వరద బాధితులకు సహాయ, పునరావాస చర్యల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆరవ రోజు అయిన గురువారం కూడా చిట్టినగర్ లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో భోజనాలను ఏర్పాటు చేసి బాధితులు వద్దకే వెళ్లి ఆహారం, పాలు, వాటర్ బాటిళ్లను అందిస్తూ సహాయక కార్యక్రమాలు వేగవంతం చేశారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగు వేల పాల ప్యాకెట్లను పంపిణీ చేశారు.

## ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు కాండ్రేగుల రవీంద్ర రూ.5లక్షల విరాళం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎంపి కేశినేని శివనాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తరాంధ్ర ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితుల సహాయార్థం సీఎంరిలీఫ్ ఫండ్ కు 5లక్ష ల రూపాయల చెక్ ను పశ్చిమ నియోజకవర్గం టి.ఎన్.టి.యు.సి గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల రవీంద్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఈ చెక్ ను అందజేశారు. ఆపదలో వున్న బాధితులను ఆదుకునేందుకు తన దాతృత్వాన్ని ప్రదర్శించిన కాండ్రేగుల రవీంద్ర ను లోకేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధిత సహాయక చర్యల కోసం రాష్ట్ర బీసీ సాధికారిక కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు సారధ్యంలో కదిలిన పసుపు సైన్యం

### పాల్గొన్న కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అనుచరులు,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు



**కాకినాడ,సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వరద బీభత్సంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా రాష్ట్ర తెలుగుదేశం,కూటమి పిలుపు మేరకు రాష్ట్ర బీసీ సాధికారిక కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, రాష్ట్ర డైరెక్టర్స్ తో పాటు సుమారు వంద మంది తెలుగుదేశం కార్యకర్తలు సుమారు రెండు రోజుల పాటు 44,45 డివిజన్లలో ఆహారం, పాలు,పండ్లు,మంచి నీరు అందించారు.. అలాగే రాష్ట్ర



బీసీ సాధికారిక డైరెక్టరు,కాకినాడ సిటీ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రముఖ పారిశ్రామిక వేత్త చొల్లంగి వీరబాబు సుమారు రూ. 50 వేలు విలువగల ఆహారం, పాలు,మంచినీరు అందించారు.ఈ కుడిపూడి సత్తిబాబు,చొల్లంగి వీరబాబులు మాట్లాడు అనుకోని ఈ ఉపద్రవం వల్ల అనేక కుటుంబాలు పిల్లలతో ఎన్నో ఇబ్బందులు పడున్నారని..వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సహాయ సహకారాలు అందేంచేందుకు మొత్తం రాష్ట్ర యంత్రాంగంతో బాటు..తెలుగుదేశం నాయకులకు,కార్యకర్తలకు ఈ సహాయ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఇచ్చిన పిలుపు మేరకు తమ వంతు తక్షణ సహాయంగా వేము 44,45 డివిజన్ లలో బాధితులకు ఆహారం,పాలు,తాగునీరు,పండ్లు అందజేస్తూ, అనేక మందిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు.ప్రతి కూటమి సభ్యులు తమ వంతు సాయం అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ సహాయ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కాకినాడ సిటీ నుండి అనేకమంది తెలుగుదేశం కార్యకర్తలను పంపించి మాతో బాటు ఈ సహాయ కార్యక్రమనికి ఎంతో శ్రమించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఆయన ఆరోగ్యం సైతం లెక్క చేయకుండా రాత్రి పగలు అక్కడే ఉంటూ నిరంతరం సహాయక చర్యల పై పర్యవేక్షణ చేస్తున్నారని ప్రజల ఎవరు ఆందోళన చెందవద్దని తెలియజేసారు.

## పారిశుద్ధ్య గెట్టు పంచాయితీ



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లక్ష్మీదేవి పల్లి : కొత్తగూడెం పట్టణ పరిధిలోని జిల్లా న్యాయస్థానం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రవాణాశాఖ ఆఫీసులు అటు పంచాయితీకి ఇటు మునిసిపాలిటీకి సరిహద్దుల్లో ఉన్నాయి. అయితే ప్రభుత్వానికి తగిన ఆదాయం సమకూర్చే కార్యాలయాలు ఉన్నతాధికారులు అనునిత్యం సందర్శించే ప్రదేశాలు గా ఈ కార్యాలయాలు ఉన్నాయి. అయితే ఈ ఆఫీసుల చుట్టూ పారిశుద్ధ్య లోపం కొట్టచ్చినట్టుగా కనబడుతుంది. గత కొన్ని నెలలుగా ఇక్కడ చెత్త చెదారాలు తీయకుండా నిలువ ఉండడం వల్ల భారీగా దుర్గంధం వస్తుంది. క్రిమి కీటకాలకు సైతం నిలయంగా మారింది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు, రవాణాశాఖ కార్యాలయానికి తమ పనుల మీద వచ్చే ప్రజలకు పట్టపగలే దోమలు, ఈగల బెడద భారీగా ఉంది. దోమలు, ఈగల వలన ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఈ సరిహద్దు పంచాయతీ విషయంలో అధికారులు జోక్యం చేసుకొని పేరుకుపోయిన చెత్తా చెదారాలను తొలగించి ప్రజలను రోగాల బారి నుండి బయటపడేయాలని కోరుకుంటున్నారు.

## సుజాతనగర్ లో పారిశుద్ధ్య లోపం

### భారీ వర్షాలకు గుంతలు పడ్డ రోడ్లు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు పంచాయతీలలో రోడ్లు గుంతల మయం అయినాయి. వాహన చొధకులు, పాదాచారులు అనేక ఇక్కట్లు పడుతున్నారు. రోడ్లపై పడిన గుంతల్లో వర్షపు నీరు మురుగునీరు నిల్వ ఉండడంతో క్రిమి కీటకాలు తయారవుతున్నాయి. అనేక రోగాలకు కారణాలుగా మారుతున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో పలు పంచాయతీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాలు పిచ్చి మొక్కల వలన అనేక రకాల దోమలు కీటకాలు తయారయ్యి ప్రజలకు డెంగ్యూ, మలేరియా లాంటి జబ్బులు ప్రబలుతున్నాయి. మండలంలోని రోడ్లకు ఇరువైపులా నిర్మించవలసిన డ్రైనేజీలు నిర్మించకపోవడం వల్ల రోడ్లపై ప్రవహించడం వల్ల రహదారులు ధ్వంసం అవుతున్నాయి. దీనికి తోడు వర్ష భావం ఎక్కువగా ఉండటం వల్ల రోగుల సంఖ్య సైతం ఎక్కువగానే ఉంది. పంచాయితీలలోని అధికారులు సిబ్బంది పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడితే ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు అవకాశాలు ఉన్నాయి. పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తగు చర్యలను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత అధికారుల పైనే ఉన్నదనేది కొంతమంది మండల ప్రజల మాట.

## దేవాది దేవునికైనా గురువే మహాదేవుడు

### ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు



**విస్సన్నపేట,సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జగమంతా కొలిచే దేవాది దేవునికి అయిన తనకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించిన గురువే మహాదేవుడని గురువుని మించిన దైవం లేదని ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు గురుపూజోత్సవ కార్యక్రమంలో అన్నారు. స్థానిక



నరసాపురం గురుకుల పాఠశాల మరియు ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న 64 మందికి పట్టు శాలవాలతో సుగంధాది పరిమళాలు వెదజల్లే రకరకాల పుష్పాలతో ఘన సన్మానాలు నిర్వహించారు. సన్మాన సత్కారాలలో భాగంగా మహిళా ఉపాధ్యాయనిలకు వాటితోపాటు చీర సారెలు అందించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల శ్రావ్యమైన సంగీతంతో పాటలు పాడి తనదైన శైలిలో ప్రసంగించారు. మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ఎంపీడీవో ఎస్ వెంకటరమణ జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం శోభా లత ఉపాధ్యాయుడు లింగారెడ్డి తదితరులు మెగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలలో భాగంగా 64 మందిని సన్మానించినందుకు అభినందిస్తూ ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుడ్డయ్య) కు భారీ సన్మానం నిర్వహించారు. క్రమశిక్షణ నైతిక విలువలు స్నేహభావం వాటన్నిటితోపాటు ఉన్నవాడు లేనివాడు అనే భావన లేకుండా కోటేశ్వరుడైన కటికి పేదవాడైన వారి కుమారులు ఇద్దరు ఎలాంటి అమరికలు లేకుండా అరె ఒరేయ్ అంటూ స్వచ్ఛమైన ప్రేమతో స్వేచ్ఛగా జీవించగలిగిన ప్రదేశం ఉన్నది అంటే అది తరగతి గదేనని అక్కడ ఉన్న గురువే వారందరినీ నడిపించే దేవుడని ఆయన చెప్పారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేద కుటుంబంలో పుట్టి రాష్ట్రపతి స్థాయికి ఎదగగలగటానికి ప్రధాన కారణం ఆయన కృషి పట్టుదల అకుంఠిత దీక్ష తదితరాల వెనుక చిన్ననాటి గురువు బోధించిన విద్య అని ఆయన తెలియజేశారు. ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ కార్యక్రమం సందర్భంగా గురువులను పూజించటం ఒక ఆనవాయితీగా పిల్లల మధ్య సంబరాలు జరుపుకుంటున్నామన్నారు. తొలి గురువైన అమ్మ తమ సంతానానికి తప్పటడుగుల సమయం నుండి తన వంతు గురు స్థానంలో ఉంటే తండ్రి ధైర్యాన్నిస్తాడని తరువాత స్థానం ప్రతి ఒక్కరి జీవితంలో కూడా గురువేనని నాటి గురుకులాల నుండి నేటి రెసిడెన్షియల్ పాఠశాల వరకు విద్యా వ్యవస్థ రూపాంతరం చెందిందే గానీ ఏ గురువు లక్ష్యమైనా నాణ్యమైన విద్యను అందించాలనే తపన మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగమణి ఎస్ఎంసి చైర్మన్ సరస్వతి ఉపాధ్యాయులు పి అనిల్ జి సాంబయ్య శ్రీధర్ పిడి రమేష్ జీ వెంకటేశ్వరరావు సి ఆర్ పి వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

## వరదలకు నష్టపోయిన విముక్తి సభ్యులకు హెల్ప్ సహకారం



**విజయవాడ సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలు వలన విజయవాడలో ఉన్నటువంటి రాజరాజేశ్వరి పేట వంబి కాలనీ జక్కంపూడి కాలనీ సింగ్ నగర్ ఏరియాలో మొత్తం పూర్తిగా నీటితో మునిగిపోవడం జరిగింది. విముక్తి మెంబర్లు ఇల్లులు కూడా పూర్తిగా నీటి ప్రవాహంలో మునిగిపోయి వారికి కనీస అవసరాలు అయినటువంటి ఆహారము మంచినీరు సౌకర్యం కూడా లేక గత మూడు రోజుల నుంచి చాలా బాగా ఇబ్బందులు పడుతున్నారు. ఈరోజు వరద ప్రవాహము కొద్దిగా తగ్గిన దృష్ట్యా విముక్తి మరియు హెల్ప్ సభ్యులు ఆయా ఏరియాలకు చేరుకొని వాళ్లకి ప్రాథమిక అవసరాలైనటువంటి నీరు కూరగాయలు మరియు కొన్ని తిను బండారాలను విముక్తి వారు మరియు హెల్ప్ సహాయంతో అందించడం జరిగినది.



కొంతమంది విముక్తి లీడర్లను ఆయా ప్రదేశాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో హెల్ప్ మరియు విముక్తి చాలా కీలకపాత్ర పోషించటం జరిగింది.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన సీఐ భీమా నాయక్



**కనిగిరి సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో గణేష్ నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను పామూరు సీఐ భీమా నాయక్ గురువారం పామూరు పట్టణంలోని పలు ప్రాంతాలను పర్యవేక్షించారు. పామూరు పట్టణంలోని పాత చెరువు ప్రాంతంలో గణేష్ నిమజ్జనానికి స్థలం అణువుగా ఉంటుందని, పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డితో ఏర్పాట్ల గురించి, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పామూరు పంచాయితీ ఈవో బ్రహ్మానంద రెడ్డి, మెంటా నరసింహారావు, రత్న కుమార్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



వీరులపాడు మండలం, జయంతి గ్రామంలో బీసీ కాలనీలో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ వారు నీ పిలవగానే వచ్చి విద్యుత్ సరఫరా ఆగుతుందని లైన్ మెన్ జీవన్ వచ్చి చెట్లు కొమ్మలు నరికిచ్చడం మరియు మరమత్తులు చేయిస్తున్న చిత్రం
(వార్తా ప్రభ ప్రతినిధి) : వీరులపాడు

## వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు అండగా నిలవండి

### నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ, సెప్టెంబర్ 5:(వార్తా ప్రభ ప్రతినిధి) :**వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు , దాతలు ముందుకు రావాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు లు ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో విరివిగా విరాళాలు అందించాలన్నారు. మన రాష్ట్రంలో కోస్తా, ఆంధ్రాలో చాలా ప్రాంతాలు వరదల్లో చిక్కుకుపోయారు న్నారు. అందులో ప్రజల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని విశదీకరించారు. వారికి సహాయ, సహకారాలు అందించాల్సిన ఆవశ్యకత సమాజంలో ప్రతి పౌరుని పై ఉందని వివరించారు. ప్రభుత్వంతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజలు కూడా తోడుగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దాతలు విరాళాలు అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బ్యాంకు ఖాతా నెంబర్ను అదేవిధంగా డిజిటల్ ప్లాట్ ఫామ్ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. వీటి ద్వారా సహాయం అందించి వరద ప్రభావిత ప్రాంతాలకు అండగా నిలవాలని కోరారు.

బ్యాంకు ఖాతా వివరాలు:

SBI
A/c name : CMRF
A/c number : 38588079208
Branch: AP Secretariat, Velagapudi.
IFSC code : SBIN0018884

Union Bank of India
A/c name : CM Relief Fund
A/c number : 110310100029039
Branch: AP Secretariat, Velagapudi.
IFSC code : UBIN0830798.

CSR (కార్పొరేట్ సామాజిక బాధ్యత) కింద విరాళాలు అందించాలనుకుంటే..

SBI
- A/C name: Andhrapradesh state Disaster Management.
- A/C number: 00000036897128069.
- Branch: MG Road, Vijayawada.
- IFSC code: SBIN 0016857





గన్నవరం మండలం, జక్కులనెక్కలం లో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ లు వరద ప్రాంతాల్లో పడవ, ట్రాక్టర్లపై పర్యటన (వార్తా ప్రభ ప్రతినిధి) : గన్నవరం

## వరద బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ దేవినేని



**కంకిపాడు సెప్టెంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి) :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి ముందుకు రావాలని మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవినేని రాజా పిలుపునిచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరదల్లో అల్లాడుతున్న బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని లక్ష్యంతో దేవినేని రాజ సొంత నిధులతో విజయవాడలోని కండ్రిక, రాజీవ్ నగర్ లోని వరద బాధితులకు సుమారు 1500 మందికి భోజన పొట్లాలు, వాటర్ ను ఈడుపుగల్లు నుంచి పంపించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాబు సుభాని, టిడిపి గ్రామ్ పార్టీ అధ్యక్షులు షేక్ సకార్, కరిముల్లా, నాగూర్ తదితరులు పాల్గొన్నారు. కంకిపాడు గ్రామానికి చెందిన కొంతమంది యువత వరద బాధితులకు సహాయం చేయాలని పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఏనుగు జయప్రకాష్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులను పోగేసి పాలు, బ్రెడ్, అరటి పళ్ళు ,వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్స్ ను యువత విజయవాడలోని వరద బాధితులు వద్దకు వెళ్లి పంపిణీ చేసే కార్యక్రమాన్ని టిడిపి నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, కే సురేష్, జరుగు శీను ప్రారంభించారు.



## హైడ్రాను తొర్రూరు పరిధిలో విస్తరింప చేయాలి

### సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్



**తొర్రూరు సెప్టెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి ):**హైదరాబాద్ హైడ్రా తరహాలో మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలో కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇంచార్జ్ జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక డివిజన్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో చెరువులు కుంటలను కబ్జా చేసి కట్టుకున్న భవనాలను కూలుస్తూ భూ బకాసురుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా తరహాలో పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలో కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కబ్జాకు గురైన తొర్రూరు పెద్ద చెరువు అన్నారం రోడ్డులోని దేవుని మాన్యం భూములను పరిరక్షించాలని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ శాసన మామిడాల యశస్విని రెడ్డి ఈ విషయంపై స్పందించి హైడ్రా తరహా వ్యవస్థను పాలకుర్తి నియోజకవర్గం తో పాటు తొర్రూరు పట్టణ కేంద్రంలో కూడా తీసుకువచ్చి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అన్నారు. అదేవిధంగా ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి సెంటర్ పాయింట్ నుండి 50 ఫీట్లుగా నిర్ణయిస్తే డిసిసి బ్యాంక్ సమీపంలో ఒక బిల్డింగ్ దగ్గర రెండు ఫీట్ల వెడల్పు తగ్గడంతో మరోచోట బిల్డింగ్ యాజమాన్యాలు కూడా అక్కడ రెండు ఫీట్లు తగ్గింది కదా ఇక్కడ కూడా తగ్గించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ కమిషనర్ స్పందించి పార్టీలకు అతీతంగా సెంటర్ పాయింట్ నుండి 50 ఫీట్లకు ఎక్కడ తగ్గకుండా ఎవరి దగ్గర బేధాలు లేకుండా అందరినీ సమానంగా చూసి 100 ఫీట్ల రోడ్డును ఎవరి ఆంక్షలకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా రోడ్డు పనులు నిర్వహించాలన్నారు. పార్టీలకతీతంగా పేద ధనిక అనే వ్యత్యాసం చూపకుండా అందరినీ సమానంగా చూడాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తొర్రూరు పెద్ద చెరువు బూములు మరియు అన్నారం రోడ్డు లోని దేవుని మాన్యం భూముల పరిరక్షణ కోసం హైదరాబాద్ హైడ్రా తరహాలో తొర్రూరులో కూడా ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

## వరద బాధితులకు అన్నదానం చేసిన ఎంపీపీ



**రెడ్డిగూడెం సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామంలో గత మూడు రోజులు క్రితం కురిసిన భారీ వర్షాలకు శనివారం నాడు కోతులవాగు పొంగి దళితవాడ లో వరద బీభత్సం సృష్టించడంతో దళితవాడ లో ఇళ్లు ముంపుకు గురయ్యాయి.కొంత మంది ఇళ్ళు దెబ్బతినడం తో వంట వార్పు కు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎంపిపి మానవత్వం చూపించారు.మండల పరిషత్ అధ్యక్షులు రామినేని దేవి ప్రవణ్య వీరాస్వామి నాయుడు సహకారంతో వసంత యువసేన ఆద్వర్యంలో మంగళవారం నాడు రాత్రి ఆర్ సి యమ్ చర్చి లో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం వసంత యువసేన నాయకులు మాతంగి రామారావు,చాట్ల అచ్చాలు, చాట్ల బాబురావు, పులిపాక అనంత్ కుమార్ చింతిరాల రమేష్, పల్లెపాం రమేష్, చింతిరాల సురేష్ బిజెపి నాయకులు బొల్లిపొగు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## ఆడుకుంటున్నారనుకుంటే.. అనంతలోకాలకు వెళ్లారు



**మహబూబ్‌నగర్ :(వార్తా ప్రభ ప్రతినిధి)** పిల్లలు ఇద్దరు ఆడుకుంటున్నారని అనారోగ్యంతో ఉన్న తల్లి అలా పడుకుంది. ఇంతలోనే ఆ పిల్లలు ఇద్దరూ ఆడుతూ నీటి తొట్టె వైపు వెళ్లారు. అందులో పడిపోయారు. అయితే కుటుంబ సభ్యులు గమనించి బయటకు తీసీ ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటికే వారిద్దరు మృతి చెందారని డాక్టర్లు నిర్ధారించారు. ఇదీ నారాయణపేట జిల్లా గుండుమాల్ మండలం బలభద్రాయిపల్లి గ్రామంలో జరిగింది.

గ్రామంలో విషాదఛాయలు

బలభద్రాయపల్లి గ్రామానికి చెందిన నర్సింహులు పొలానికి వెళ్లగా.. తల్లి కవిత అనారోగ్యంతో పడుకున్నారు. అదే సమయంలో కుమారులు నిహన్స్ (3), భానుమూర్తి (2) అడుకుంటున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న తల్లి వీరి ఆడుకుంటున్నారని అనుకుని పడుకున్నారు. ఇంతలో వీరిద్దరూ ఇంటి ముందు ఉన్న నీటి తొట్టిలో పడ్డారు. అయితే గమనించిన కుటుంబ సభ్యులు బయటకు తీసి ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. అప్పటికే ఇద్దరు మృతి చెందారని డాక్టర్లు తెలిపారు. వీరి మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఆ గ్రామంలో విషదఛాయలు అలుముకున్నాయి.

ఇదే తరహాలో

మహబూబ్ నగర్ జిల్లా రుసుంపల్లికి చెందిన శ్రీహరి, లలిత దంపతుల కుమార్తె గౌతమి(2)ని ఇంట్లో అమ్మమ్మ, తాత దగ్గర వదిలి పొలం పనులకు వెళ్లారు. అయితే ఆ చిన్నారి ఆడుకుంటుందని పనుల్లో వారు నిమగ్నమయ్యారు. ఆడుకుంటూ నీటిలో ఆ చిన్నారి పడి మృతి చెందింది. మృతి చెందిన చిన్నారి చూసి తల్లిదండ్రులు రోదించారు.

## వ్యవసాయ మార్కెట్ లో చోరీ




**ఎమ్మిగనూరు అర్బన్, సెప్టెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి ):** ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. వ్యవసాయ మార్కెట్ లో షాప్ నెంబర్ %వా%.42లో ట్రెడర్ వ్యాపారం చేస్తున్న దాన్య లక్ష్మి ట్రేడింగ్ కంపెనీ యజమాని శ్రీనివాసులు యదావిధిగా బుధవారం వ్యాపారం ముగించుకొని షాప్ మూసివేసి తాళం వేసి వెళ్ళాడు. గురువారం ఉదయం షాప్ నకు వచ్చి జరిగిన సంఘటనను చూసి మార్కెట్ కార్యదర్శికి తెలిపారు.షాపులోని బీరువాలో ఉంచిన రూ.30వేలు నగదును దోచుకెళ్ళినట్లు బాధిత వ్యాపారి శ్రీనివాసులు మీడియాకు తెలిపారు. గత 5రోజుల క్రితం అదే షాప్ ప్రక్కన ఓ వ్యాపారికి చెందిన 3 వేరుశనగ బస్తాలు మాయమయ్యాయి. దీనిపై కూడా కార్యదర్శికి పిర్యాదు చేశారు. గతంలో కూడా ఇలాగే కొన్ని సంఘటనలు జరిగాయని రైతులు, వ్యాపారులు వాపోతున్నారు. మార్కెట్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. విచిత్రం ఏమిటంటే చోరీ జరిగిన షాప్ ముందు సీసీ కెమెరా ఉంది. అది పనిచేస్తుందో లేదో తెలియదు. మార్కెట్ లో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని వ్యాపారులు, రైతులు, సిబ్బంది వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటీలో ఇటువంటి సంఘటనలు జరగకుండా నిఘాను పటిష్ట పరిచి జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

## ప్రజలకు ఇబ్బందిగా మారిన రోడ్డు

### త్వరలోనే కొత్త రోడ్డు నిర్మాణాలు చేపట్టండి
### మండల నాయకులు దేశాయ్ గురురాజ్




**నందవరం సెప్టెంబర్ 5: (వార్తాప్రభ ప్రతినిధి ):** నందవరం నుండి ముగతి గ్రామము వరకు అస్తవ్యస్తంగా రహదారి పరిస్తితి ఉండటంవలన ప్రయాణీకులు చాలా ఇబ్బందులకు గురికావడం అలాగే గతంతో ముగ్గురు ప్రయణీకులు కూడా చనిపోవడం, రొడ్ల మద్యలొ గుంతలవలన ప్రజలు ప్రమాదాలకు గురికావడంవలన దేశాయ్ నెట్వర్క్ అధినేత మండల టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్ రహదారిని పరిశీలించి తక్షణమే ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యలయంలో అధికారాలతో సమీక్ష నిర్వహిస్తున్న స్తానిక ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి దృష్టికి ఈ విషయం గురించి మాడ్లాడగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆర్ అండ్ బి డి ఈ నాగరాజ్ కి ఫొన్ చేసి తక్షణమే నందవరం నుండి ముగతి వరకు రహదారిని పరిశీలించి చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని డి ఈ అదేశాలు జారీ చేశారు అలాగే తొందరలొనే కొత్త రోడ్డు నిర్మాణం కూడ చేయిస్తానని చెప్పడం జరిగింది . ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించినందుకు గురురాజ్ దేశాయ్ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి కి కృత్షతలు తెలియచేశారు.తమ స్వార్థం కోసం నాయకులు ఎమ్మెల్యే ఎంపిల చుట్టు తిరిగే నాయకులు ఉన్న ప్రస్తుత సమాజంలో ప్రజల సమస్యల పరిష్కారానికై కృషిచేసే ఏకైక నాయకుడు గురురాజ్ దేశాయ్ అని ప్రజలు ఆయనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, ఎంబి చర్చి సంఘ పెద్ద కె శివ, వడ్డె గోపాలు, సలీం, జెసిపి రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆహార ప్యాకెట్ల వితరణ

### టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్



**తొర్రూర్ సెప్టెంబరు 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత ఆరు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా, గ్రామాల్లో ప్రజలు వరదల్లో చిక్కుకొని సహాయార్థం కోసం ఎదురుచూస్తున్నా గ్రామాలకు లైన్స్ క్లబ్ తొర్రూర్, టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిపెడ మండల తహశీల్దార్ సైదులు సమక్షంలో సీతారాం తండా పురుషోత్తమాయగూడెం గ్రామ వాసులకు ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ ప్రకృతి ప్రకోపించి జలప్రళయం సంభవించి విలయతాండవం చేయడం బాధాకరమన్నారు. వరదలో చిక్కుకుని సుమారు 12 గంటల పాటు ఇండ్లపైన వర్షంలోనే తలదాచుకుని సహాయ అర్థం కోసం ఎదురుచూస్తున్న, కుటుంబాలను, మా వంతు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో ప్రస్తుతం వండుకోవడానికి ఎలాంటి ఆహార పదార్థాలు లేక ఆపదలో ఉన్నారని తెలియడంతో, ఆహార ప్యాకెట్లు పండ్లు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని, చేపట్టామన్నారు. "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న "అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏ సంపద ఉన్న ఎంత పెద్ద హొదాలో ఉన్న ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం అని, తెలిపారు. ఇలాంటి ఆపద కాలంలో సౌ హృదయంతో అనేకమంది దాతలు ముందుకు వచ్చి, వరద బాధితులకు అండగా ఉండి, వారికి సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. బాధితులకు తమ వంతుగా ఆహార ప్యాకెట్లు అందించడం ఆత్మసంతృప్తినిచ్చిందని అదేవిధంగా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి విపత్కర పరిస్థితిలో చేయూతన అందించాల్సిన బాధ్యత, ప్రతి వ్యక్తి పై ఉందని, చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వెలిదె సురేష్ కుమార్ కోశాధికారి ఎద్దు వెంకన్న చార్టర్ అధ్యక్షులు సూరం ఉపేందర్ రెడ్డి పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య హాంగర్ రిలీఫ్ చైర్మన్ తోట రమేష్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఇల్లెందుల శ్రీనివాస్ క్లబ్ డైరెక్టర్ చింతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**కాకినాడ : సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ముమ్మిడి వీర వేంకట సత్యనారాయణను వరించింది. సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం సందర్భంగా కాకినాడ జేఎన్టీయూకే అలూమిని ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి గురుపూజోత్సవంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకున్నారు.సత్యనారాయణ కాకినాడ రూరల్ పండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంట్ ఇంగ్లీషు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.అంతే కాకుండా భారత్ స్కౌట్స్%డ%గైడ్స్ జిల్లా కార్యదర్శిగా ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు.పురస్కారం అందుకున్న సత్యనారాయణ ను పలువురు ఉపాధ్యాయులు, మిత్రులు,సహచరులు అభినందించారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

■ జి.శ్రీనివాస రెడ్డి ■ ఎల్.బి.ఆర్.సి.ఇ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**మైలవరం :సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి అన్నారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్, ఎల్.బి.ఆర్.సి.ఇ ఫాకల్టీ క్లబ్ ఆధ్వర్యం లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు గురువు,తండ్రి మరియు దైవం లాంటి వారని తెలిపారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థుల ను ఉన్నత స్థాయికి ఎదిగేలా తమ వంతు కృషి చేయాలని కోరారు.విద్యలోనే కాకుండా వారికి క్రమ శిక్షణ, మంచి అలవాట్లను నేర్పాలని,ఉపాధ్యాయ వృత్తి కి వన్నె తేవాలని సూచించారు.వివిధ విభాగా లలో ఉత్తమ అధ్యాపకులను ఎంపిక చేసి వారికి "బెస్ట్ టీచర్" అవార్డులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి అందచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, డీన్ అకాడమిక్స్ డా.ఎం .శ్రీనివాసరావు, డీన్ ఆర్ అండ్ డి డా.యస్. పిచ్చిరెడ్డి,అన్ని విభాగముల విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వర్షంలోనే వణుకుతూ...నిబద్ధతతో నిలబడ్డా -నిమ్మల


వర్షంలోనే నిలబడి గండ్లు పూడ్పిస్తున్న ఇరిగేషన్ మంత్రి రామానాయుడు

**జి.కొండూరు సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షం పడుతున్నా



రాష్ట్ర ఇరిగేషన్ మంత్రిగా గండ్లు పోర్చడమే కర్తవ్యంగా భావించి వర్షంలోనే వణుకు తూ నిబద్ధతతో నిలబడ్డాడు నిమ్మల రామానాయుడు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా బుడమేరు వాగు కు వేల క్యూ చెక్కుల వరద వచ్చి చేరడం తో పోలవరం రైట్ కెనాల్ కట్టలకు గండ్లు పడ్డాయి.దీంతో విజయవాడ నగరంలోని సింగ్ నగర్ వంటి లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్నా యి.గండ్లు పూడ్చితే తప్పా నగరవాసు లను ముంపు నుంచి కాపాడలేని పరిస్థితి.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల నడుం బిగించారు.ఈ నెల 5వ తేదీ గురువారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షం, గాలి ఉధృతిని తట్టుకుని నిద్రాహారాలు మాని అధికారులతో దగ్గరుండి గండ్లు పూడ్చే పనిలో నిమగ్నం అయ్యారు. తెల్లవార్లు వానలోనే తడుస్తూ దగ్గరుండి మంత్రి నిమ్మల పనులను పర్యవేక్షించారు.బెజవాడ మరోసారి మునగకుండా నిబద్ధతతో పనిచేస్తున్న మంత్రి రామానాయుడు పై సర్వత్రా ప్రశంసలు వినిపిస్తున్నాయి.

## మహోన్నతుడు గురువు



ఓర్పు కల్గియుండును
మార్పుకై ఆశించును
గురుదేవులు ముఖ్యము
బోధించును జ్ఞానము
సన్మార్గం నేర్పును
దుర్మార్గం బాపును
విజ్ఞానమందించి
అజ్ఞానం తరుమును
అమ్మలా లాలించును
నాన్నలా ప్రేమించును
త్యాగానికి ప్రతీక
గురువు దైవ పోలిక
గురు స్థానం పవిత్రము
హృదయాల్లో పదిలము
వృత్తుల్లో ఉన్నతము
గౌరవించు సమాజము

**-గద్వాల సోమన్న**
9966414580

# వరద బాధితులకు అండగా ఉంటాం

-పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం -ప్రతి కుటుంబానికీ 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కిలో చక్కెర, రెండేసి కిలోల ఉల్లిపాయలు, బంగాళదుంపలు.-మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో అధిక వర్షాలు, ఎగువ నుంచి వచ్చిన వరదల కారణంగా ముంపు బారిన పడిన ప్రజలందరికీ అన్ని విధాలుగా అండగా నిలిచి ఆదుకుంటామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.గురువారం సాయంత్రం మచిలీపట్నం నగరం 50వ డివిజన్ లోని సుందర్ నగర్, డ్రైవర్స్ కాలనీ, గుమస్తాల కాలనీల్లో మంత్రి పర్యటించారు. ముంపుకు గురైన కాలనీల్లోని



నీటిని కొన్ని రోజులగా మోటార్ ఇంజన్లతో బయటకు తోడుతుండగా అక్కడి పరిస్థితులను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. స్థానిక అంగన్వాడి కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై మంత్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు కారణంగా నగరంలోని లోతట్టు కాలనీలు ముంపుకు గురయ్యాయని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆ ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన నీటి తరలింపుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండు మూడు రోజుల్లో నగరంలో పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకొస్తామన్నారు.బలహీనంగా ఉన్న శివగంగ డ్రైనేజీ కట్టను పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని, కాలనీల్లో డ్రైనేజీలు నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అధిక వర్షాలకు పంటలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని, పంటలతో పాటు దెబ్బతిన్న ఇళ్లకు త్వరలోనే ఎన్యుమరేషన్ చేపట్టి రైతులను, బాధితులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రతి కుటుంబానికీ 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కిలో చక్కెర, రెండేసి కిలోల ఉల్లిపాయలు, బంగాళదుంపలు పంపిణీ చేస్తామన్నారు. పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాల్లోని లంకల గ్రామాలు, అదేవిధంగా గన్నవరం నియోజకవర్గంలో నెక్కలం తదితర పరిసర ప్రాంతాలు ముంపుకు గురయ్యి ఇళ్లల్లోకి నీరు చేరినట్లు తెలిపారు. వీరందరికీ సురక్షిత ప్రాంతాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి సమయాలలో భోజనం ఏర్పాట్లు చేశామని, తాగునీరు ఇతర వసతులు కల్పించినట్లు తెలిపారు.విజయవాడలోని తాజా పరిస్థితులను మంత్రి వివరిస్తూ సింగ్ నగర్ పరిసర ప్రాంతాలలోని ఇళ్లు, రోడ్లు బురదమయంగా తయారయ్యాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అగ్నిమాపక యంత్రాలతో వాటన్నిటిని శుభ్రం చేయించి అక్కడి పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.ఈ పర్యటనలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, మచిలీపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# చరిత్ర లిఖించేది చదువుతోనే!!

■ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తాపత్రయపడేది గురువు ■ కృష్ణవేణి వికాస్ కళాశాలలో అంబరాన్నంటిన టీచర్స్ డే వేడుకలు ■ వెలుగులో నడవడం కాదు పదిమంది నడవడానికి వెలుగును అందించడం విశేషం ■ నాగండ్ల జమున రవికుమార్, కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి )**చరిత్ర లిఖించేది చదువుతోనే అని విద్యార్థినీ విద్యార్థులకు సూచన చేశారు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్. ఈ మేరకు గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్,



డైరెక్టర్, ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ , డైరెక్టర్ మాట్లాడుతూ..... విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తాపత్రయపడేది గురువు అని తెలిపారు. వెలుగులో నడవడం కాదు పదిమంది నడవడానికి వెలుగును అందించడం విశేషం అని ఆ స్థాయికి ఎదగడానికి కాన్ఫిడెన్సుతో, పాజిటివ్ ఆలోచనతో చదువుకొని మంచి మార్కులు సాధించి ఉద్యోగాలు సాధించాలి అని అన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చాలి అని తెలిపారు. టీచర్స్ డే సందర్భంగా ఎంపీసీ బైపిసిసి విద్యార్థినీ విద్యార్థులు చైర్మన్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ లెక్చరర్లు అందరిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం కళాశాల చైర్మన్ పాత్రికేయులను వేదికపైకి ఆహ్వానించి పెన్నులను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సంభాషణలతో, ఆటపాటలతో, కేరింతలతో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపాల్ ఇంచార్జ్, లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గురువులు భవిష్యత్తు నిర్దేశకులు- డాక్టర్ చప్పిడి



**కాకినాడ రూరల్ సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గురువులు భవిష్యత్తు నిర్దేశకులని భావిభారత పౌరులకు మార్గదర్శకులని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక అలయన్స్ అంతర్జాతీయ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప మండలం నడకుదురు ఉన్నత పాఠశాల నందు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పెంకె గోవిందరాజులు మరియు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మా రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకే శివ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ 106 గవర్నర్ ఆలైవనం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా డాక్టర్ .చప్పిడి వెంకటేశ్వరరావు విశిష్ట అతిథిగాను విచ్చేశారు. మొదటిగా సర్వేపల్లి సర్వేపల్లి రాధాకృష్ణన్ కి నివాళులు అర్పించడం జరిగింది డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తల్లిదండ్రులు మనల్ని పెంచి పోషిస్తే గురువులు మనల్ని విద్యావంతులుగా చేసి మంచి నడవడిక నేర్పించి దిశా నిర్దేశం చేసి మనల్ని మంచి బాటలో తీర్చిదిద్దే వారే ఉపాధ్యాయులు అని అన్నారు గవర్నర్ వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం ఎప్పుడూ ఉపాధ్యాయులని గౌరవించాలని వారి నుంచి సంస్కృతి సంప్రదాయాలు అన్ని నేర్చుకుని మనం భవిష్యత్ తరాలకి ఉపయోగపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు కె.మురళి బాబు, కరీముద్దీన్ ,డివిఎస్ లక్ష్మి కుమారి, రాజసింహ వర్మ పుష్పలత ,కే దుర్గారావు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో అలై పెంకె గోవిందరాజులు, పింకీ, శివ, అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ పద్మారామ్, కార్యదర్శి వీరభద్రరావు,స్వాతి, అహల్య, సత్యవేణి, రాజగోపాలరావు, లక్ష్మణ్ స్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# నాగార్జున లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు..



**పొదలకూరు సెప్టెంబర్ 05 (వార్తాప్రభ)** పట్టణంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ లో గురు వారం సాయంత్రం గురుపూ జోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.విద్యార్థులు తమకు చదువునేర్పే ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం స్కూల్ కరస్పాండెంట్ సునీతా రెడ్డి ప్రిన్సిపాల్ లక్ష్మీ దుర్గా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని దానిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పై ఉందన్నారు. విద్యార్థుల భవితకు ఉపాధ్యాయులు మార్గదర్శకులని పేర్కొన్నారు.ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా వారందరినీ తయారు చేసే వృత్తి అధ్యాపక వృత్తి అని తెలిపారు.

# బుడ మేరు ముంపుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి...!

- సింగ్ నగర్ ముంపు ప్రాంతాల పర్యటనలో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బుడమేరు ముంపుకు గురైన సింగనగర్ లో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డోన్ ఎప్పుదు శంకర్ సింగ్ నగర్ ప్రాంతంలో పర్యటించారు. దోనేపూడి శంకర్ వెంట సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, సిపిఐ నాయకులు ఎస్కే భాష, ఏఐఎస్ఎఫ్ నాయకులు కె.కార్తీక్ తదితరులు పర్యటించారు.పైపుల్ రోడ్ సెంటర్ నుండి శివాలయం మీదుగా వరద నీటిలో నడుచుకుంటూ బాధితులను పరామర్శిస్తూ దగ్గర ఉండి మంచినీటి సరఫరాను పర్యవేక్షిస్తూ కృష్ణ హోటల్ సెంటర్ వరకు బాధితులను పరామర్శించారు. బుడమేరు వరద ముంపుకు కారణం రాజకీయ నాయకుల పాపం కారణమని, అధికారులపై కఠిన శిక్షలు విధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హైడ్రా తరహాలో విభాగాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. వరద సహాయ కార్యక్రమంలో వేగం పెంచాలని శంకర్ కోరారు.

# కరుడుగట్టిన ఖాకీలే కాదు వీరూ "కరుణామయులే"

మేము సైతం అంటూ వరద బాధితులకు స్వయంగా ఆహారం అందించిన కొత్తపేట పోలీసులు





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కరుడుగట్టిన నేరస్తుల పాలిటి కాఠిన్యం ప్రదర్శించే కరుడుగట్టిన ఖాకీలే కాదు తామూ మనసున్న కరుణామయులమే అంటూ కొత్తపేట పోలీసులు మేముసైతం అంటూ వరద బాధితులకు ఆకలిదప్పులు తీర్చడానికి రంగంలో దిగారు. ఇంతవరకు ఎగబడి ఆహార పొట్లాలు గుంజుకోవడం కళ్లారా చూసిన పోలీసులు ఆహార పొట్లాలు సక్రమంగా ఆకలితో అలమటించే వారి నోటికి అందించేందుకు కృషి చేశారు. ఐతే గురువారం మాత్రం మేముసైతం అంటూ స్వయంగా కొత్తపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ చిన్న కొండలరావు ఆధ్వర్యంలో తయారు చేయించిన ఆహారాన్ని జక్కంపూడి కాలనీ వాసులకు వరద నీటిలో స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ ఆహారపొట్లాలు అందించారు. వాటితో పాటుగా పాలు,పండ్లు, తాగునీరు బాటిల్స్ అందించారు. పోలీసులు ఇలా స్వయంగా తిరిగి ఆహారం అందించడంపట్ల జక్కంపూడి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పిడుగు!!

బిజెపి ఓబీసీ మోర్చా ఉత్తర్వు అధికార పత్రం స్వీకరణ



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పిడుగు కృష్ణ ఎన్నిక అయ్యారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వు అధికార పత్రాన్ని ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు పిడుగు. ఎన్నిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పలువురు పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల ఐక్యత, రిజర్వేషన్ సాధన, వివిధ డిమాండ్ల పరిష్కారం కోసం తనవంతు కృషి, పోరాటం ఎప్పుడూ ఉంటుంది అని పత్రికా ప్రకటన ద్వారా వివరాలు తెలిపారు.

# చెన్నూరు అంగన్వాడీలో పోషకాహారమాసోత్సవం



**పెడన సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన మండలం చెన్నూరు గ్రామం అంగన్వాడీ కేంద్రం లో పోషకాహారహార మసోత్సవాలను గురువారం నిర్వహించారు.. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఒకటవ తేదీ నుంచి మహోత్సవాలు జరుగుతున్నాయి. బాలల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిశు అభివృద్ధి పథకం సూపర్వైజర్ కల్పవల్లి అన్నారు.ఈ సందర్భంగా పిల్లలకు బరువులు తూయడం ఎత్తు చూడటం పోషకాహారం గురించి తల్లిదండ్రులకు వివరించడం లాంటి కార్యక్రమాలను చేపట్టారు. అలాగే పోషకహార విలువల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పార్వతి గీత కుమారి సుజాత విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ దుర్గా మాతా అమ్మ వారి పూజా కార్యక్రమాలు -శాసనసభ్యులు అరికపూడి గాంధీ





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 5 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ పరిధిలోని కెఎస్ఆర్ ఎనక్లేవ్ కాలనీ లో సర్వీ సమాజ్ ట్రస్ట్ శేరిలింగంపల్లి వారి ఆధ్వర్యంలో దుర్గామాత దేవాలయంలో నిర్వహించిన శ్రీ దుర్గామాత అమ్మవారి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దుర్గా మాత అమ్మ వారి పూజ కార్యక్రమం ఎంతో కన్నుల పండుగగా జరిగినదని,ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన సర్వీ సమాజ్ ట్రస్ట్ శేరిలింగంపల్లి ప్రతినిధులను,నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నా అన్నారు.అమ్మ వారి ఆశీస్సులు,దయ మన అందరి పై ఉండలని కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,బాలింగ్ గౌతమ్ గౌడ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సందీప్ రెడ్డి మరియు సర్వీ సమాజ్ ట్రస్ట్ సభ్యులు అధ్యక్షులు మనోజ్ చౌదరి,మంగిలాల్ పరిహరియా చౌదరి,వినోద్ చౌదరి, దేవరంజీ,బిక్రమ్ జి, కంగర్ సొయాల్ చౌదరి,హనుమన్ సోయల్ చౌదరి,మంగిలాల్ సొన్నర చౌదరి,వినోద్ గెహ్లాట్ చౌదరి ,, వినయ్ చౌదరి,కెహ్వారామ్ చౌదరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన జీవితానికి గురువే పునాది.

### గురువు లేకపోతే సక్సెస్ ఉండదు.

### బి ఆర్ ఎస్ నేత రవీందర్ యాదవ్.



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 5 (వార్తాప్రభ):** గురువు ఆశీర్వాదంతోనే జీవితానికి సన్మార్గం దొరుకుతుందని బి.ఆర్.ఎస్. నేత రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.విజయవంతమైన జీవితానికి గురువే పునాదిగా నిలుస్తారని వారు కొనియాడారు.టీచర్స్ డే సందర్భంగా గురువారం మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.గురువు లేకపోతే జీవితంలో ఎవరూ సక్సెస్ కాలేరని,ప్రతి ఒక్కరి జీవితంలో ఏదో రూపంలో గురువు ఉంటారని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు.ఎనిమిది మంది టీచర్స్ ను ఘనంగా సత్కరించి టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులది ప్రత్యేక పాత్ర అన్నారు. జీవితంలో మొదటి గురువు తల్లి..అక్కడి నుంచి పాఠశాలలో విద్య నేర్పిన ప్రతి గురువు మన జీవితంలో ఎదుగుదలకు కారకులు అవుతారన్నారు.మనకు జ్ఞానాన్ని బోధించి,ముందుకు సాగడానికి సన్మార్గ బోధన చేసేది గురువు మాత్రమేనని వెల్లడించారు.ఏమి ఆశించకుండా తల్లి,తండ్రుల తర్వాత మన ఎదుగుదలను కొరుకునేది టీచర్స్ అని కొనియాడారు.విద్యార్థి దశలో ఉపాధ్యాయులు చూపే మార్గమే వారికి భవిష్యత్ ను నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో గురువు ఉంటారని,మన ఎదుగుదలకు బాటలు వేసిన వారికి ఉన్నత స్థానంలో ఉండి వారికి సంతోషాన్ని ఇవ్వాలన్నారు. సరైన మార్గదర్శకుడు ఉంటే చిన్న దీపం కూడా సూర్యుడిలాగా ప్రకాశించగలదని రవీందర్ యాదవ్ అన్నారు.అనంతరం స్కూల్ లోని వసతులు, విద్యార్థుల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యా బోధన,స్కూల్ సాధించిన విజయాలను ఉపాధ్యాయులు రవీందర్ యాదవ్ కు వివరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**చేజర్ల సెప్టెంబర్ 05 (వార్తాప్రభ)** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేజర్ల మండలం విద్యాశాఖ ఆధ్వర్యంలో చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా 6 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా వారిని గురువారం ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమం మండల ద్వితీయ విద్యాశాఖ అధికారి డిసి మస్తానయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. మండలంలో ఉపాధ్యాయులు అంకిత భావంతో సేవా దృక్పథంతో పనిచేస్తున్నారని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని డీసి మస్తానయ్య కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ మండల అధ్యక్షులు రావి పెంచల రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావి లక్ష్మీ నర్సారెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయలలిత మండల మాజీ విద్యాశాఖ అధికారి కళాధర్ పొదలకూరు సబ్ ట్రెజరీ అధికారి ఎస్కే కాలేషా మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నికైన ఎస్ కే సాదిక్ జడ్పీహెచ్ఎస్ తూర్పుపల్లి వై మంజుషా జడ్పీహెచ్ఎస్ చేజర్ల ఎం వెంకటరావు ఎంపీపీఎస్ ఆదురుపల్లి జిసి జి సమత ఎంపిపిఎస్ కేవన్ పల్లి మహేశ్వరి రెడ్డి ఎంపీపీఎస్ కాకివాయి పివి బాలసుబ్రమణ్యం ఎంపిపిఎస్ చిత్తలూరు హరిజనవాడ వీరందరికీ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి వారిని ఘనంగా సత్కరించడం జరిగినది.

# ఆహారం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.

- కేంద్ర ప్రభుత్వం నిర్వహించే "న్యూట్రిషన్ మంత్" ని సద్వినియోగం చేసుకోండి
- ఫార్మా కంపెనీ డైరెక్టర్ ఆళ్ల లీలారాణి




**గాజువాక/వైజాగ్,సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మనం రోజు తింటున్న ఆహారం పట్ల ప్రతి ఒక్కరు కనీస అవగాహన కలిగి ఉండాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహారపు అలవాట్లు,పోషణ విలువలపై అనేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోలని లీ ఫార్మా సంస్థ డైరెక్టర్ ఆళ్ల లీలా రాణి పేర్కొన్నారు. ఫార్మా లిమిటెడ్, హెల్త్ డొమొయిన్ ఇండియా సంస్థల సంయుక్త అద్వర్యంలో ప్రాజెక్ట్ స్మూత్ వాక్ పేరుతో నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పోషణ మాసం అభియాన్ కింద, నేషనల్ న్యూట్రిషన్ మంత్ - పోషణ మాఘ్ 2024 సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి తెలిపారు. ఈ సంర్భంగా లీలారాణి మాట్లాడుతూ , లీహెల్త్ డొమెయిన్ సెప్టెంబరు 1 నుండి 30 వరకు నెలపాటు అవగాహన కారిక్రమాలు ప్రారంభించింది. పోషణ మాఘ్ కు అనుగుణంగా, ప్రాజెక్ట్ స్మూత్వాక్ ఇనిషియేటివ్ న్యూట్రిషన్ కనెక్ట్ కింద పాఠశాలలు, కాలేజీలు, కార్పొరేట్ సమస్థలు మరియు అంగన్వాడీ కేంద్రాలు కలిసి వివిధ పోషణ మరియు వెల్నెస్ కార్యకలాపాలకు ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు.అవగాహక కార్యక్రమాల్లో బాగంగా ఉచిత మెడికల్ క్యాంపులు,ప్రజలకు పోషకాహార పంపిణి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని లీలారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో పలు సేవ సంస్థల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో నాగరికతకు మూలకారణం ఉపాధ్యాయులే

## ఘనంగా గురుపూజోత్సవం




**కాకినాడ సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులని, ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో గురువారం కాకినాడ జేఎన్టీయూ అల్లూమినియం ఆడిటోరియంలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ హాజరై, ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరుచుకుని ఆయన విగ్రహానికి ఎంపీ, జిల్లా కలెక్టర్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభను ఉద్దేశించి కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని...కొవ్వొత్తులా ఉపాధ్యాయులు తమ జీవితం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. తమ వద్ద విద్యనభ్యసించే విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకువచ్చేలా గొప్ప నాయకుడిగా ఈ సమాజంలో ఉపాధ్యాయులు ఉత్తమ సేవలు అందిస్తున్నారని ఎంపీ తెలిపారు. సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులని, ఉపాధ్యాయులు తమ బోధనలతో ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. తరాలు మారుతున్న కొద్దీ పాఠశాల విద్యార్థుల మానసిక స్థితిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. పిల్లల మానసిక స్థితిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో మరింత సున్నితంగా విద్యాబోధన చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థులను భావిభారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉందన్నారు. తన తల్లిదండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులేననీ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన బాల్య దినాలు, పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నారు. సమాజాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని, పాఠశాల స్థాయి నుంచే పిల్లల్ని చెడు అలవాట్లు బారిన పడనీయకుండా, ఉత్తమ మార్గాల వైపు పయనించేలా తమ వ్యక్తిగత జీవితం, బోధనల ద్వారా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లాలో 70 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో గౌరవం, మంచి గుర్తింపు వస్తుందన్నారు. తమ దగ్గర ఉన్న జ్ఞానాన్ని పదిమంది విద్యార్థులకు పంచుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులందరికి ఆయన ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ ఐదున దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం అధ్యాపకులను శక్తివంతం చేయడం అనే ముఖ్య ఉద్దేశంతో 2024 ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు డీఈవో ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి ఏ.విజయ శాంతి, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, జేఎన్టీయూ అధ్యాపకులు, డీవైఈవోలు, ఎంఈవోలు, ఉపాధ్యాయ యూనియన్ల, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు లంక రమేష్ చేసిన నిస్వార్థంగా సేవలకు సేవా నీరతి అవార్డు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 5(వార్తాప్రభ)** నిజామాబాద్ లో సంగీత్ కల్చరల్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో సేవా అవార్డులు ప్రదానోత్సవం ఘనంగా జరిగింది..నిజామాబాద్ మున్సిపల్ కమీషనర్ మకరంద్ఏద్యుకేషనల్ కన్సల్టెంట్ అమెరికా శ్రీమతి వాణి గడ్డం ప్రముఖ హీరోయిన్ ఎస్తేరు రాణి,సంగీత్ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు అంతర్జాతీయ కళాకారులు అష్ట గంగాధర్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.వివిధ రంగాల్లో విశేష సేవా చేస్తున్న ప్రముఖులను గుర్తించి ప్రతి యేటా సంగీత్ కల్చరల్ అకాడమీ సంస్థ సేవా అవార్డులు అందించి ఘనంగా సత్కరిస్తుంటారు.. అందులో భాగంగా మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపకుడు లంక రమేష్ ఫేస్ బుక్ గ్రూపు ఏర్పాటు చేసి గ్రూపు సభ్యులు, దాతలు, పోషకులు సాయంతో పేద ప్రజలకు చేస్తున్న నిస్వార్థ సేవలను తెలుసుకుని సేవా నీరతి అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ అవార్డునునిజామాబాద్ మున్సిపల్ కమీషనర్ మకరంద్ చేతులు మీదుగా రమేష్ కి అందజేశారు సమాజంలోని ప్రతిభ ఉన్న, ప్రోత్సాహానికి నోచుకోని, పేద కళాకారుల గాయకులు,, రచయితలు ఇలా అన్ని రంగాల్లో ప్రతిభ ఉన్నవారు ప్రోత్సహించి ఒక వేదిక పై తీసుకువచ్చి సత్కారించడం అభినందనీయమని నిజామాబాద్ మున్సిపల్ కమీషనర్ మకరంద్ ప్రశంసించారు 2004 లో ఏర్పాటైన సంగీత్ కల్చరల్ అకాడమీ సంస్థ ప్రతియేటా సేవా అవార్డులు అందిస్తున్నట్లు అష్టా గంగధారావు తెలిపారు . కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన లంక రమేష్ మమతలు పందిరి సేవా సమితి ఫేస్ బుక్ అనే గ్రూపు ద్వారా నిరుపేదలకు చేస్తున్న అనిర్వచనీయం అని ప్రశంసించారు ఇలాంటి వ్యక్తులు సేవలను పదిమందికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా అహ్వానించి సేవా నీరతి అవార్డు అందజేశామని అష్టా గంగధారావు తెలిపారు.సేవా నిరతి పురస్కారాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని ఈ పురస్కారం ద్వారా మాలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిదన్నారు .మమతల పందిరి సభ్యులు దాతలు సేవా గుణం దాతృత్వానికి మంచి గుర్తింపుని లభించిందన్నారు మమతల పందిరి సేవా సమితి సేవలు మరింత ఎక్కువ మంది నిరుపేదలు అఃదాలన్నారు మన యొక్క బాధ్యతను ఇంకొక మెట్టు పైకి తీసుకెళ్లిందని ఈనెల 15 నిర్వహించబోయే మమతల పందిరి సేవా సమితి 100వ శత సేవ కార్యక్రమం,ఆత్మీయ సమావేశం విజయవంతం కావాలని లంక రమేష్ ఆకాంక్షించారు.

## సీఎం సహాయ నిధికి రాజ్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ విశ్వనాథ్ విరాళం



**అమలాపురం సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి అమలాపురం రాజ్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కె విశ్వనాథ్ రూ.25 వేలు విరాళం ఇచ్చారు.ఈ మేరకు అమలాపురం కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు ఆర్. మహేష్ కుమార్ ని కలిసి చెక్కును అందించారు.తన వంతు బాధ్యతగా సహాయం అందించిన విశ్వనాథ్ ను కలెక్టరు అభినందించారు.



ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామ శివారు శాంతినగర్ - కవులూరు వద్ద పోలవరం కుడి ప్రధాన కాలువ కు పడిన గండ్లు పూడ్చే పనుల ను పరిశీలిస్తున్న కేంద్ర బృందం. ప్రభుత్వం చేపట్టిన సహాయ చర్యలను కేంద్ర బృందానికి వివరిస్తున్న ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు. **- వార్తా ప్రభా ప్రతినిధి, జి.కొండూరు**

## సూర్య కుమార్ కి సన్మానం



**పోడూరు:సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్యకుమార్ ని 'లవ్ పీపుల్ ఫౌండేషన్' వారు సాలువా ఉత్తమ ఉపాధ్యాయ జ్ఞాపిక తో సత్కరించారు. యల్. పి యఫ్ చైర్మన్ ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సూర్య కుమార్ మాస్టారు పని చేసిన ప్రతి పాఠశాల విద్యార్థులు ఉన్నతిని సాధిస్తున్నారని చింతలగరువు విద్యార్థులు కూడా మంచి ఉన్నతిని సాధించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. అనంతరం జనసేన నాయకులు రావి హరీష్ చేతుల మీదుగా మహాన్యూస్ వారి హర్ ఘర్ తిరంగా దేశభక్తి పోటీలో గెలుపొందిన పాఠశాల విద్యార్ధిని వనం హర్షిత కు బహుమతి అందజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు వీరవల్లి బాలాజీ, గ్రామస్థులు వి.అర్జున రావు,వి భాను, యం.వరలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ ప్రవీణకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**నూజివీడు/ ముసునూరు,సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముసునూరు ఏపీ ఆర్ ఎస్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కొండా బత్తుల ప్రవీణ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన ఏలూరు లో కలెక్టర్ కె. వెట్రి సెల్వి , జెసి దాత్రి రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు.2023 -24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రభుత్వ0 ఈ అవార్డును అందజేసింది. పాఠశాలలో ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ విద్యార్థులందరూ ఉత్తీర్ణత పొందే విధంగా ప్రిన్సిపల్ తీసుకున్న నిర్ణయాలు పట్ల పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు హర్ష0 వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సహొపాధ్యాయులు , నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యా కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ ను అభినందించారు.

## మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించే వారే ఉపాధ్యాయులు,

### డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్





**జవహర్ నగర్, సెప్టెంబర్,05:(వార్తా ప్రభ)** మనలో అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానదీప్తిని వెలిగించే వారే ఉపాధ్యాయులు అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను ఆయన పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మన వికాసానికి నిచ్చెన వేసిన అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి నిజమైన రక్షకులు ఉపాధ్యాయులు అని ఆయన తెలిపారు. మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని ఆయన తెలిపారు. శిశువును లోకానికి పరిచయం చేసింది అమ్మ నాన్నలు అయితే ఆ తరువాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి విద్యాబుద్ధులు అందించి మనల్ని తీర్చిదిద్దిన వారే ఉపాధ్యాయులు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు రంగ శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అజమ్, ఉపాధ్యాయులు రాజేందర్, ఉష రాణి, మల్లికార్జున్ రావు, కొండయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 5(వార్తాప్రభ)**ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అటువంటి ఉపాద్యాయ వృత్తి లో ఉండి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులు దన్యులని పలువురు వక్తలు కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ప్రెసిడెంట్ కళ్ళేపల్లి నారాయణరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రేమల్లె హెచ్.ఎం లూదర్ పాల్, వేలేరు జెడ్ పి హెచ్ ఎస్ గడ్డం లలిత కుమారి, ఎం పి పి ఎస్ మల్లవల్లి కాగిత రాణి , జెడ్ పి హెచ్ ఎస్ ఆరుగోలను పి డి గాలంకి నాగ సుబ్బారావు, వీరవల్లి జెడ్ పి హెచ్ ఎస్ హిందీ పండిట్ పులగర జగతి లకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ తమిరి రమేష్ , లయన్ మేడికొండ బుచ్చి బాపయ్య , నందూరి సత్య వేంకటేశ్వర శర్మ, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, బోయపాటి పూర్ణ చంద్రరావు, అక్కినేని రాఘవేంద్రరావు , నందిగం స్వామి, గూడపాటి రత్న శేఖర్, చలసాని వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వరద బాధితులకు ఆర్థిక సాయం



**కృత్తివెన్ను సెప్టెంబర్ 5 (వార్తా ప్రభ, ప్రతినిధి)**విజయవాడ వరద బాధితుల సహాయ అర్థం ఈరోజు కృత్తివెన్ను మండల జనసైనికులు 2000 మందికి బిర్యానీ ఏర్పాటు చేసి, వారికి 2000 వాటర్ బాటిల్స్ గురువారం అందజేసారు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కార్యదర్శి తిరుమల శెట్టి చంద్రమౌళి రాష్ట్ర మత్స్యకార వికాస్ విభాగ కార్యదర్శి ఓడుగు ప్రభాస్ రాజు, కృత్తివెన్ను మండలం పార్టీ అధ్యక్షులు పాశం నాగమల్లేశ్వరరావు కొమాళ్ళపూడి సర్పంచ్ ప్రత్తిపాటి రామాంజనేయులు మండల ప్రధాన కార్యదర్శులు పిన్నింటి రాంబాబు వివియన్ నరేష్ కొప్పినేటి కాజా వీర మణికంఠ సంయుక్త కార్యదర్శులు పితాని సురేష్ ఈదా ప్రదీప్ కొప్పినేటి శివమణి, రాయపురెడ్డి ప్రసాద్ తెలగంశెట్టి శ్రీను నడకుదుటి కళ్యాణ్ పసుపులేటి లక్ష్మణ్ నాయుడు పాశం ఆదిశేషు గౌరిశెట్టి రాము పాశం రవి ముత్యాల అశోక్, అయ్యప్ప బొలిశెట్టి మావుళ్ళు బుద్దన అంజి మరియు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు


# వరద బాధితులకు దాతలు దాతృత్వం



**కంకిపాడు సెప్టెంబర్ 5 (వార్తా ప్రభ, ప్రతినిధి)**ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు సర్వం కోల్పోయి రోడ్డును పడ్డ కుటుంబాలకు దాతలు స్వచ్ఛందంగా తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. మండలంలోని ఉప్పులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాల్లోని సుమారు 500 మందికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నే ధనయ్య సోదరులు కేశవరావు సహకారంతో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి బాధితులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.కంకిపాడు లోని అయన కళ్యాణ మండపం అధినేత మనోజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశ్విన్ సుమారు 3, 500 ఆహార పొట్లాలను విజయవాడలోని కండ్రిక, యనమలకుదురు, పెద్దపులి పాక ,గొల్లపూడి ప్రాంతాల్లోని వరద బాధితులకు అందజేశారు. అంతర్జాతీయ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఇంచార్జ్ ఇస్మాయిల్ విజయవాడలోని ముస్లిం కమ్యూనిటీ వరద బాధితులకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రావిచర్లలో ముగిసిన కృష్ణష్టమి వేడుకలు

**నూజివీడు, సెప్టెంబర్ 5, వార్తా ప్రభ** నూజివీడు మండలం రావిచర్ల



గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి ముగింపు వేడుకలను నూజివీడు నియోజకవర్గం అధ్యక్షుడు కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మించిన మండపంలో శ్రీకృష్ణుని ప్రతిష్టించి, 11 రోజుల పాటు కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రబోధ సేవా సమితి సభ్యులు భగవద్గీతలోని అంశాలను భక్తులకు వివరించారు. ప్రత్యేక పూజలు అనంతరం శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో అలంకరించి, గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. త్రైత సిద్ధాంత ఆదికర్త, శతాధిక గ్రంథకర్త, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వరుల దివ్య ఆశీస్సులతో 11 రోజులపాటు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించామని కాపా శ్రీనివాసరావు తెలిపారు. భగవద్గీత సారాంశాన్ని నేటి పరిస్థితులకు అన్వయిస్తూ ప్రబోధానంద యోగీశ్వరులు ప్రతి అంశాన్ని ఎలా విశదీకరించారో భక్తులకు తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి ప్రబోధ సేవా సమితి సభ్యులు శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారన్నారు. శ్రీకృష్ణుడి నిజ భావంతో పాటు ఆత్మ, జీవాత్మ, పరమాత్మల గురించి, కర్మయోగ విశిష్టతలను గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# తెన్నేరు గ్రామంలోని వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు సెప్టెంబర్ 5 (వార్తా ప్రభ, ప్రతినిధి)** ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు బుడమేరు కాలువ ఉధృతంగా ప్రవహించడంతో కాలవకు ఆనుకొని ఉన్నటువంటి గ్రామాలైన వేల్పూరు, ఉప్పులూరు ,మంతెన ,తెన్నేరు గ్రామాలలోకి వరద నీరు ఇళ్లల్లోకి చేరడంతో ఆ కుటుంబాల వారం పునరావస శిబిరాలకు తరలించారు గత మూడు రోజులుగా వరద గ్రామాలను పరిశీలిస్తూ గురువారం తెన్నేరు గ్రామంలోని వరద బాధితులను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పరామర్శించి ఆహార సదుపాయాలు అందుతున్నాయా లేదా, ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్య లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ కంకిపాడు మండలంలో సుమారుగా నాలుగు గ్రామాలలో 1697 కుటుంబాలు ముంపుకు గురవడంతో వారిని పునరావస శిబిరానికి తరలించి సహాయక చర్యలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. తాసిహల్దార్ బావన్నారాయణ మాట్లాడుతూ ఉప్పులూరులో 357, మంతెనలో 555, తెన్నేరులో 755, గొడవలులోన్ 30 వరద నీటిలో ఉన్న కుటుంబాల వారిని సురక్షిత ప్రాంతముకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనుమెలు ప్రభాకర్, సూదిమల్ల రవీంద్ర, జనసేన నాయకులు, గ్రామ్ పార్టీ నాయకులు కుటమి నాయకులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన కాంతులను వెలిగించే మహోన్నత మార్గదర్శి గురువు

**డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ**

**ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

**డా.నాయుడుకు సర్ ఆర్థర్ కాటన్ అవార్డు,అధ్యాపకులకు రాధాకృష్ణ అవార్డు**




**కాకినాడ,సెప్టెంబర్ 5, వార్తా ప్రభ** ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి, ఎందరో గురువులకు మార్గదర్శి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో కీలక భాగం అధ్యాపకులు దేనిని , విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత తీసుకున్న అధ్యాపకులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని మించిన వృత్తి మరొకటి లేదని, అజ్ఞానాన్ని రూపుమాపి జ్ఞాన కాంతులు వెలిగించే అధ్యాపక వృత్తి చాలా గొప్పదని అన్నారు. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడుకు ఈ సందర్భంగా సర్ ఆర్థర్ కాటన్ అవార్డును అందించి సత్కరించారు. కెమిస్ట్రీ విభాగాధిపతి కే సురేష్ కుమార్ కు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ఎం జానకి రామారావుకు ఉత్తమ అధ్యాపకులుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డును అందజేశారు. సన్మాన గ్రహీతలు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తు ఆదిత్య యాజమాన్యానికి, డైరెక్టర్ నాయుడుకు, మానికిరెడ్డి సత్యనారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు జ్ఞాపికలను అందించారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి ఎన్.మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజేశ్వరరావు మరియు గౌరీ ప్రియ , ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ వి ఎస్ ఎన్ .కుమార్ మరియు అధ్యాపకులు,ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న అన్నదానం హెూం మంత్రి అనిత

**వరద బాధితులకు హజరత్ సయ్యద్ షా ఖుఖారి బాబా ఆస్థాన లంగర్ ఖానా అన్నదానం**




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 05 (వార్తా ప్రభ (ప్రతినిధి):** –కొండపల్లి పట్టణ పరిధిలోని శాంతి నగర్, జగనన్న కాలనీలో బుడమేరు వరద బాధితులకు హజరత్ సయ్యద్ షా ఖుఖారి బాబా ఆస్థాన లంగర్ ఖానా నిత్య అన్నదాత అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో గురువారం మూడు వేల మందికి అన్నదానం చేశారు.ఈ అన్నదాన కార్యక్రమం లో ముంపు ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చిన హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని స్వయంగా అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధితులకు వేల మందికి ఆత్మీయంగా రుచికరమైన విందు ఆహారం అందిస్తున్న అల్తాఫ్ బాబా అభినందనీయులన్నారు. మునుపెన్నడూ చూడని బుడమేరు, కృష్ణానది వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు దాతలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్ బాబా కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ భవన్ లో గురుపూజోత్సవం.



**కాకినాడ సెప్టెంబర్ 05 (వార్తా ప్రభ (ప్రతినిధి)::** భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా స్థానిక పెన్షనర్స్ భవన్ లో గురుపూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు కె.పద్మనాభం ఆధ్వర్యంలో 10మంది విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యదర్శి టి. నూకరాజు కార్యక్రమ విశిష్టత వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బస్టాండ్ లో ప్రయాణికులకు ఇబ్బందికరంగా కూలిన చెట్టు.



**మూడు రోజులైనా తొలగించని పంచాయతీ అధికారులు.**

**కైకలూరు,సెప్టెంబర్ 5:వార్తా ప్రభ** కైకలూరు బస్టాండ్ లోని చెట్టు భారీ వర్షానికి గాలికి రెండు రోజుల క్రితం నేలకొరిగింది. దీనివల్ల బస్టాండుకు వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే పంచాయతీ అధికారులు దీని తొలగించ లేదు ప్రయాణికులు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి,బస్టాండ్ ఎదురుగా ప్రయాణికులకు అడ్డంగా ఉన్న చెట్టు తొలగించాలని ప్రయాణికులు కోరుచున్నారు.

# వరదల్లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం : మంత్రి పార్థసారథి



**అగిరిపల్లి/ఏలూరు,సెప్టెంబర్ 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అగిరిపల్లి మండలం వట్టిగుడిపాడులో గురువారం భారీ వర్షాలు, వరదలకు దెబ్బ తిన్న పంట పొలాలను మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రత్తి రైతు వై. లక్ష్మణరావు తాను 50 ఎకరాల పత్తి పంట వేయగా సుమారు 50 లక్షల వరకు నష్టం వాటిల్లిందని మంత్రి దృష్టికి తీసుకువచ్చి, తనకు న్యాయం చేయాలనీ కోరగా, మంత్రి సదరు రైతు పొలాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పంట పొలాల్లో వరదనీరు తగ్గిన తరవాత పంట నష్టాలపై సర్వే చేసి నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజిద్దాం-రాసూరి చంద్రమోహన్ సాగర్

**కూకట్ పల్లి,సెప్టెంబరు5(వార్తాప్రభ)**పర్యావరణ రహితంగా పండుగను



జరుపుకుందాం అని ప్రతి ఒక్కరూ మట్టి గణపతి లను పూజించి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడదామని వివేకానంద నగర్ డివిజన్ వార్డ్ మెంబర్ రాసూరి చంద్రమోహన్ సాగర్ పేర్కొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని అలాగే మట్టి గణపతులను పూజించాలని కోరుతూ పలు ప్రాంతాలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రమోహన్ సాగర్ మాట్లాడుతూ పర్యావరణ హితమైన ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ చేపట్టటం ఎంతో అభినందనీయమన్నారు. ప్రధానంగా మట్టి వినాయకులను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

# హరిపురం ఎస్టీలకు భోజనాలు సమకూర్చిన వికుర్తి



**కోడూరు, సెప్టెంబర్ 5 (వార్తా ప్రభ) :**కోడూరు మండల పరిధిలోని హరిపురం వద్ద లింగన్న కోడు లాకులు సమీపంలో నివసిస్తూ పునరావాస కేంద్రాలకు వెళ్ళని ఎస్టీలకు ప్రముఖ పారిశ్రామికవేత్త వికుర్తి శ్రీనివాస్ గురువారం భోజనాలు సమకూర్చారు. వరద, భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న వికుర్తి శ్రీనివాస్ హరీపురం గ్రామానికి వెళ్లగా అక్కడి ఎస్టీలు తమను పునరావాస శిబిరం నుంచి పంపి వేశారని ప్రస్తుతం భోజనాలు కూడా అందించలేదని తెలపగా అక్కడి 70 మందికి ఎప్పటికప్పుడు హెూటల్ నుంచి భోజనాలు తెప్పించి యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మంగళగిరి శ్రీనివాసరావు ద్వారా అందచేసారు. ఈ కార్యక్రమంలో బొంతు ప్రకాష్, పృలిగడ్డ చంద్ర, పున్నయ్య చౌదరి, బావారావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రామవరం పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**ఉపాధ్యాయుల పాదాలకు పూలాభీషేకం చేసిన విద్యార్థినీ, విద్యార్థులు**



**కైకలూరు, సెప్టెంబర్ 05 (వార్తా ప్రభ (ప్రతినిధి)**: –: కైకలూరు మండల పరిధిలోని రామవరం ప్రాథమికొన్నత పాఠశాలలో గురుపూజోత్సవం పురస్కరించుకొని మొట్టమొదటి గురువులు మహాత్మా జ్యోతిరావు పూలే, శ్రీమతి సావిత్రిబాయి పూలే వారి ఆశీస్సులతో ఉపాధ్యాయుల పాదాలకు పూలతో నమస్కరించిన విద్యార్థులు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎస్ భాస్కరరావు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎస్ఎంసి ఛైర్మన్ గూట్ల మణి, వైస్ చైర్మన్ యెరిచర్ల శేఖర్, కమిటీ సభ్యులు కురేళ్ళ సంగీత, గరికిముక్కు ప్రశాంతి, గరికిముక్కు రజినీ. అనంతరం గురుపూజోత్సవం సందర్భంగా సైన్స్ టీచర్ జి కిరణ్ కుమార్ ను ఛైర్మన్ గూట్ల మణి దుస్సాలువాతో సత్కరించారు, వైస్ చైర్మన్ యెరిచర్ల శేఖర్ పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు ఓల్డ్ స్టూడెంట్స్ గరికిముక్కు రాజ్ కుమార్, కురేళ్ళ సుబ్బారావు, మాజీ కమిటీ సభ్యులు గూట్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.